విజయ సిందూరము
రక్షకము
స్ప్లీనిహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు-ఏలూరు

ఆంధ్రపత్రిక

THERE'S NOTHING BETTER THAN
"Bentex"
Shop Brand
"BENTEX COLLAR"

The Andhra Patrika, Madras. } Regd. No M. 1118 Vol 35 No 169 MONDAY 20th SEPTEMBER 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

మేజర్ జనరల్ చౌదరీ అధ్వర్యాన నైజాంలో సైనికపాలన

శాంతిస్థాపనకై కౌన్సిల్ సభ్యులతో మిలిటరీ గవర్నర్ చర్చలు

సంస్థానంలోని నాలుగు ప్రధాన విమానాశ్రయాల ఆక్రమణ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 18 ఈ వేళ సాయంత్రం 4-30 గంటలకు షోలాపూర్ - హైద్రాబాద్ రోడ్డులో 5 వ మైలురాయి దగ్గర హైదరాబాద్ సేనాని ఎల్ ఎడ్రూస్, ప్రథమ భారత సైనిక దళ సేనాని మేజర్ జనరల్ జె ఎన్ చౌదరీకి తన సర్వసైన్యములతో లొంగిపోయినపిమ్మట సంస్థానమంతా సైనిక పరిపాలన క్రింద ఉంచబడినది మేజర్ జనరల్ చౌదరీ మిలిటరీ గవర్నరుగా నియమించబడెను ఈ వేళ మధ్యాహ్నం 3 గంటలవరకూ భారత ప్రతినిధి కె ఎం మున్షీ నిర్బంధితుడై ఉంచబడిన 'లేక్‌వ్యూ' వసతి గృహంలో ఆయన తన కార్యాలయము నేర్పరచుకొనెను

సైనికకేంద్ర ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 దక్షిణ ప్రాంత సైనిక కార్యాలయం నేటిరాత్రి 7 గంటలకు ఈ క్రింద ప్రకటన చేసినది

"సికింద్రాబాదును ఖాళీచేసిన 7 నెలల తరువాత భారతసైన్యములు ఈ వేళ సాయంత్రము 4½ గంటలకు ఆ నగరములోనికి ప్రవేశించినవి హైదరాబాద్ సేనాని మేజర్ జనరల్ ఎల్ ఎడ్రూస్ సికింద్రాబాద్ నగరమునకు 5 మైళ్ళు వలుపల భారతసేనాని మేజర్ జనరల్ చౌదరీని కలుసుకుని నిజాము తరపున హైదరాబాద్ సేనల లొంగుబాటు పత్రములు సమర్పించెను అనంతరం ఎల్ ఎడ్రూస్ మేజర్ జనరల్ చౌదరీని, హైదరాబాదులో భారతప్రతినిధి కె ఎం మున్షీగారి భవనమునకు తీసుకునివెళ్ళెను"

అసలు నిజాంసేనల లొంగుబాటు ఈ వేళ మధ్యాహ్నం 12 గంటలకే జరుగవలసినది. కాని షోలాపూర్-హైదరాబాదు రోడ్డుమీద, సికింద్రాబాదుకు 20 మైళ్లు పడమరగా పారిపోతున్న శత్రుసేనలు మందుగుగులు నాటటంవలన ఆలస్యమైనది నిజాం సేనలు మందుగుగులను నాటటమయితే నాటినారు, కాని వాటిని తీసివేయటం చేత కాలేదు అప్పుడు భారత సైనికులే అయిదుగంటలసేపు పనిచేసి వాటి నన్నిటినీ తొలగించవలసివచ్చినది దానివలన మేజర్ జనరల్ చౌదురీ సైనికదళం 4 గంటలకే సికింద్రాబాదు చేరుకోగలిగినది

జలాశయ విచ్ఛేదన

నిజాం సైన్యాలు ఏవిధంగానైనా భారతసైన్యాల పురోగమనాన్ని ఆపివేయాలన్న తెంపుతో హైదరాబాద్ నగరానికి నీటిని ఫ్లయిచేసే జలాశయపు కట్టలను తెగకొట్టి మూసీనదిలో వెల్లువవచ్చేటట్లు చేసినవి భారతసైన్యాలను నిలవరించటం కూడా ఆటుంచి, దీనివలన నగరపు నీటి సప్లయిలో ఎంత భారత రాగలదు అనే మాటను ఆలోచించవలసివున్నది

నిజాంసైనికుల పలాయనం

నిజాం సైనికుల్లో అత్యధిక సంఖ్యాకులు తమ ఆయుధాలను ఎక్కడ వాటినక్కడ పారవైచి తమదళాలను వదిలి ఎక్కడివారక్కడ పలాయనం చిత్తగించినట్లు తెలుస్తున్నది వివిధరంగాలకు వెళ్లిన నిజాం సైనికుల్లో బహుకొద్దిమంది మాత్రమే కేంద్ర కార్యాలయమునకు తిరిగివచ్చిరి ఒక పెద్దపటాలములో ఉన్న వారందరికీ 90 మంది మాత్రమే తిరిగి కేంద్రమునకు తిరిగివచ్చారంటే వారిపలాయన మంత్రం ఎంతజోరుగా పాగినదో తెలుసుకోవచ్చును మిలిగినవారు ఖైదీలుగా పట్టుపడటమో పారిపోవటమో జరిగినది

హైదరాబాద్ సైన్యములకు చేరిన ఆయుధములన్నీ గోల్కొండ కోటలో చేర్చబడినవి ఇవన్నీ రేపు భారత సేనాని స్వాధీనం చేయబడతవి

నిజాం విమానబల రహస్యం

నిజాం విమానబలపు జాడలు కూడా ఇంతవరకూ భారతసైన్యానికనిపించలేదు బీదర్ విమానాశ్రయంలో 4 బొమ్మ విమానాలు (విమానాలవలె బయటివారికి కనిపించుటకు పెట్టినవి) మాత్రం కనిపించినవి భారత వైమానికదళం ఈ వేళ సంస్థానంలోగల హకీంపేట, బీగంపేట, బీదర్, వరంగల్లులలోని ప్రధాన విమానాశ్రయాలను వాలుగింటినీ, విమానాలు దిగుటకు అనువుగా బౌరంగాబాద్, లికారాబాద్, ఆదిలాబాద్‌ల సిద్ధంచేయబడిన మూడు ప్రదేశాలనూ వశపరచుకున్నవి

నిజాం యుద్ధవిరమణ ఉత్తరువును చేసినప్పటినుంచీ నిజాం సైనికులూ, పోలీసులూ అతని భవనానికి చాలా దిట్టంగా కాపలాకాస్తున్నారు రేపు పొద్దుటినుంచీ వీరికి బదులుగా భారతసైనికులు కాపలాకాస్తారు

హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ, నేటిరాత్రి నిజాము నియమించిన బీరార్ యువరాజు మొదలుగాగల కమిటీసభ్యులను కలుసుకుని సంస్థానంలో శాంతిభద్రతలను కాపాడుటకు చేయబడుతున్న చర్యలను వివరించినట్లు తెలుస్తున్నది

ప్రస్తుత పరిస్థితులలో తనకు సలహా నిచ్చి సహాయంచేయవలెనని నిజాం సందేశము పంపుటచే సర్ మీర్జా ఇస్మాయిల్ ప్రత్యేక విమానంలో రేపు ఇక్కడికి రామన్నాడని తెలుస్తున్నది మున్షీగారిని కలుసుకొనుటకై ఈ వేళ వచ్చిన ఆయన కుటుంబం రేపు బొంబాయికి తిరిగి వెళతారు.

సమితిలో పిర్యాదు ఉపసంహారం

సికింద్రాబాద్ సెప్టెంబరు 18 భద్రతా మండలినుండి తమ పిర్యాదును ఉపసంహరించవలసినదని తన ప్రతినిధి నవాబ్ మొయిన్ నవాజ్‌జంగ్‌కు ఉత్తరువు నిస్తూ తాను వ్రాసినలేఖను నిజాం ఈ వేళ భారత ప్రతినిధి మున్షీగారికి పంపెను పారిస్‌లోని నవాజ్‌జంగ్‌కు పంపుటకై మున్షీ దానిని భారత ప్రభుత్వమునకు పంపెను

మున్షీగారు ఈ వేళ ఉదయం నిజామును కలుసుకుని తనకు భారత ప్రభుత్వము పంపిన సూచనలను తెలియజరిచి నిజాం సేనలు లొంగిపోయినట్లు తెలియజేసినవెంటనే భారతసేనాధిపతి సంస్థానమునకు సైనిక పరిపాలనా బాధ్యతలను వహించగలిగినని ఆయన నిజాముకు తెలియజేసెను

భారత ప్రభుత్వాలోచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 నిన్న భారతప్రభుత్వమునకు నిజాము పంపినవిజ్ఞప్తికి భారతప్రభుత్వము ఈ వేళ సమాధానము పంపినది ఈ సమాధానములో భారత ప్రభుత్వము తనవైఖరిని ఇదమిద్ధంగా ప్రకటించలేదనీ, నిన్న నిజాముచేసిన ప్రతిపాదనలను భారతప్రభుత్వము ఇంకనూ పరిశీలించుచున్నదనీ తెలియుచున్నది

రజ్వీ అరెస్టు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 రజాకర్‌సంస్థ నాయకుడు సయ్యద్ కాశీం రజ్వీని అరెస్టుచేసి, ప్రస్తుతం మిలిటరీ ఆధీనంలో వుంచినట్లు నేడు ఇక్కడ అధికారపూర్వకముగ తెలియవచ్చినది.

మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరీ ఉత్తర్వు ప్రకారం కాశీంరజ్వీని హైదరాబాద్ సైనికులే నేడు అరెస్టు చేసిరని, జనరల్ రాజేంద్ర సింగ్‌జీ ఈరోజు సికింద్రాబాదుకు రాగానే, సంస్థాన సేనాని మేజరు జనరల్ ఎడ్రూస్ తెలియజేసెను

లాయిక్ అలీ ప్రభృతులపై నిర్బంధాజ్ఞ

సికింద్రాబాదులో కర్ఫ్యూ అమలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 నైజాం మాజీ ప్రధాని లాయక్ అలీ ఆయన సహచరులైన మంత్రులైన వారందరినీ తమ ఇండ్లలోనే అరెస్టుక్రింద ఉంచిరి. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములలో రాత్రి 7 గంటలనుండి ఉదయం 5 గంటలవరకు కర్ఫ్యూ ఉత్తర్వు జారీచేయబడినది ఈప్రాంతాలలో వ్యక్తులకుగల సొంత ఆయుధములన్నిటిని భారత సైన్యాధికారుల వశం కావింపవలెనని ఉత్తరువుచేయబడినది

రజాకార్లు చాలమంది తమ ప్రత్యేక దుస్తులను తగులపెట్టి ఆయుధాలను భారత సైనికాధికారుల వశంచేసి పౌరదుస్తులతో తిరుగుతున్నారని తెలుస్తున్నది

రజాకార్ల కాల్పులు

హైదరాబాద్ సెప్టెంబర్ 18 భారత సైన్యాల ఆగమనమునకు సంతోషముతో ఉత్సవము జరుపుతున్న ప్రజలపై నేటి రాత్రి బొలారంలో ఒక రజాకార్ల మూక తుపాకులను కాల్చినది గాయపడినవారి సంఖ్య తెలియదు సికింద్రాబాద్‌లోకూడా ప్రజలపై రజాకార్లు తుపాకులు పేల్చగా కొంత ఘర్షణ జరిగినది రేపు పొద్దున భారత సైనికులు పరిపాలనాధికారం ప్రారంభించేవరకూ హైదరాబాద్ సికింద్రాబాద్‌లలోనూ పరిసర ప్రాంతాల్లోనూ శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత ఎల్ ఎడ్రూస్ మీదనే వుంచబడినది

స్థానిక ప్రభుత్వ యంత్రమంతా కూలిపోవటంవలన మేజర్ జనరల్ చౌదరీగారు మిలిటరీగవర్నర్ పదవి స్వీకరించి మరుక్షణమే కర్ఫ్యూ జారీచేసెను

'మీజాన్' కడగండ్లు

ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ యొక్క పత్రిక మీజాన్, హైదరాబాద్ రేడియో—ఇవి రెండూ చివరి నిమిషంవరకూ నిజాంసేనలదే పైచేయిగా వున్నదని ప్రజలనూ, రజాకార్లనూ నమ్మించటానికి ఎన్నిపాట్లయినా పడినవి నిన్న నిజాం యుద్ధవిరమణ చేయటానికి కొద్ది గంటలకింద కూడా నిజాము సైన్యాలు పెద్ద యెత్తున ఎదురుదాడులు జరుపుతున్నవని 'మీజాన్' ప్రకటించినది!

సంస్థానప్రజాభీష్టాన్ని అనుసరించి హైద్రాబాద్ భవిష్యత్తు నిర్ణయం

సాధారణ పరిస్థితులు ఏర్పడగానే రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు: నెహ్రూ రేడియో ప్రసంగం

పాకిస్థాన్‌లో నిజాం ఏజెంట్ జనరల్

కరాచీ, సెప్టెంబరు 18 హైదరాబాద్‌లో పరిపాలనా పరిస్థితి మారిపోవుటచేత, పాకిస్థాన్‌లో నిజాం ఏజెంట్ జనరల్‌గా పనిచేయుచున్న ముష్తాక్ అహమ్మద్ యింటికి పిలవనంపబడవచ్చునని, అభిజ్ఞవర్గములవారు నేటి రాత్రి జోస్యం చెబుతున్నారు.

రాజేంద్రసింగ్‌జీకి బంగారు ఖడ్గం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 హైదరాబాదుపై విజయమును సాధించిన జనరల్ రాజేంద్ర సింహాజీకి ఒక బంగారు ఖడ్గమును, భగవద్గీత గ్రంథమును బహూకరించుటకు, నేడు ఇక్కడి తూర్పుపంజాబు విశ్వవిద్యాలయ హిందూ రక్షణార్థి విద్యార్థులు నిశ్చయించిరి

మరొక తీర్మానంలో హైద్రాబాదుపై పవిత్ర యుద్ధం జరిపి విజయము గాంచిన దక్షిణ భారత మిలిటరీశాఖను వారు అభినందించిరి నిజామును బహిష్కృతునిచేసి, కాశిం రజ్వీని, అతని ప్రధాన అనుచరులను బహిరంగంగా విచారించవలెనని, సంస్థానమును యూనియన్ ఐక్యంచేయవలెనని, ప్రజాప్రభుత్వ స్థాపనకు పూనుకోవలెనని కూడా వారు నేటి సభలో తీర్మానించిరి

ప్రజలు చూపిన నిగ్రహమునకు అభినందన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 "హైదరాబాదులో భారతసేనలు ప్రశస్తముగ తమపనిని నిర్వర్తించినందుకు అభినందించుచున్నాను. దేశమంతటా ప్రజలు చూపిన నిగ్రహము సంతోషదాయకము ఈ నిగ్రహము మనకు అభ్యుదయ నిదర్శనమై, భవిష్యత్ ప్రమాణమై మెలయవలెను ఇకముందు మతవైషమ్య ప్రస్తావనే రాకుండుగాక" అని భారతప్రధాని నెహ్రూ ఢిల్లీ రేడియోలో నేడు సాయంత్రము ఉద్బోధించెను

"ఇప్పటికైనను నైజాం సవ్యముగా వ్యవహరించినందుకు అభినందించుచున్నాను హైద్రాబాదు సంస్థాన భవిష్యత్తు ప్రజాభీష్టానుసారమే నిర్ణయము కాగలదు భారతదేశముతో కలసి మెలసి వ్యవహరించుట వల్లనే, హైదరాబాదు భవిష్యత్తు నిరూపింపబడగలదు స్థిమిత పరిస్థితులు ఏర్పడగనే హైదరాబాదు సంస్థాన రాజ్యాంగ పరిషత్తు ఎన్నికకు ఏర్పాట్లు జరగగలవు," అనికూడా నెహ్రూ చెప్పెను.

నిన్న మొన్నటివరకు మనతో ఏకదేశీయులైన పాకిస్థాన్ ప్రజలు ఇప్పటికైనా తమ అనుమానములను, భయమును విడనాడి శాంతి స్థాపన కార్యకలాపములయందు మనతో సహకరించవలెననికూడా నెహ్రూ విజ్ఞప్తిచేసెను

మీకు నేను హైదరాబాదును గూర్చి ప్రసంగించదలచియున్నాను గత అయిదు దినములలో అక్కడ అతివేగంగా జరిగిన మార్పులన్నియు మీకు యీవరకే తెలిసియుండును మన ప్రభుత్వము హైదరాబాదులో సాగించిన చర్యలెల్ల సంకల్పము సాధించబడినది మన సేనలిప్పుడు సికింద్రాబాదు లమ్మకులోనున్నవి గత కొలది మాసములలో చాలా దుండగములను చేసియుండిన రజాకార్ల సంఘము నిషేధింపఎడి అది రద్దుచేయబడుచున్నది కొత్త సమస్యలు మనలనిప్పు డెదుర్కొనుచున్నవి హైదరాబాదు ప్రజలక్షేమమును సహాగమనించుచు యావద్భారత ప్రజానీకక్షేమమును దృష్టిలోనుంచుకొని ఆ సమస్యలను మనము వివేకముతో పరిష్కరించవలెను

చాలాకాలము మనోవ్యధపొంది బహుదీర్ఘాలోచన చేసి చేసి తుట్టతుదకు మనము హైదరాబాదులో సాగించిన ఈ చర్య ఇంతవేగంగా ముగిసినందుకు మనము సంతోషించుట సహజసిద్ధము నేనిదివరలో పలుమార్లు వక్కాణించిన ప్రకారముగా మనము శాంతిప్రియులము యుద్ధమును ద్వేషించెడివారము ఎవరితోనైనను ఆయుధ బలప్రయోగముతో సంఘర్షించుటను కోరము అట్టిది మనకట్టకడపటి కోరికగా నుండును అయినప్పటికినీ, సందర్భ పరిస్థితులు మనలను యీ చర్య నవలంబించవలసినదిగా ఒత్తిడి కలుగజేసెను అదృష్టవశాత్తు, యీ చర్య శీఘ్రంగా ముగిసినది మనము తిరిగి శాంతియుతమైన మార్గములకు మరల గల్గినందుకు మనడెందము కందళించుచున్నది

సవ్యమైన యోధులవలె శౌర్యంతో, చురుకుగా, ఓర్పుతో, నియమధర్మములను పాటించుచు, మనసేనలు మన సైనికాధికారులు దిగ్విజయముగా యీ చర్యను ముగించినందుకు మనము ఆనందించుచున్నాము ఈ సహాయములో మహమ్మదీయులును, మహమ్మదీయేతరులును మనోనిబ్బరమును, క్రమశిక్షణమును చూపించి, మన ప్రజానీకమంతయును తమ అయికమత్యపరీక్షకు నిలబడిగలిగినందుకు నాకు అత్యంతానందమగుచున్నది. ఇది చాలా ప్రశంసనీయమైన విషయము ఇది మనభవిష్యత్తుకు

(3-వ పేజీ చూడుడు)

సికింద్రాబాద్‌లో దక్షిణ భారతసేనాని

పాత్రో, ప్రధాన్‌గారలు కూడా వెళ్లిరి

పూనా, సెప్టెంబరు 19 దక్షిణభారత సేనాధిపతి లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింహాజీ ఈ ఉదయం, ఏరువైస్-మార్షల్ ముఖర్జీని, ఇతర ఉద్యోగులను వెంటబెట్టుకొని విమానంలో సికింద్రాబాదు చేరిరి వీరితోపాటు డి ఎన్ బఖాలే, డి-ఆర్ ప్రధాన్, ఏ వి పాత్రోగారలు కూడా వున్నారు నైజాం సంస్థాన పరిపాలనను నడుపుటకు వీరిని ఇదివరలో భారతప్రభుత్వం సివిల్, పోలీసు ఉన్నతాధికారులుగనియమించివున్నది సంస్థాన రాజధానిలో రాజేంద్ర సింహాజీ పరిపాలనా విధానమునకు చెందిన వివరములను చర్చించెదరని తెలియుచున్నది

పదేపదిమంది మరణం!

పోలీసు చర్యలో మన సైనికనష్టం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 19 నాలుగురోజుల సైనికచర్యయందూ భారత సైనికులు 10 మంది మాత్రమే మరణించిరని అధికారికత్యాప్రకటింపబడెను గాయపడిన వారిసంఖ్య ఇంకా తెలియలేదు సంస్థాన సైనికులు అరువందలు మరణించిరి గాయపడిన వారిసంఖ్య తెలియలేదు రజాకార్లు మాత్రము 1500 మరణించిరనీ వెయ్యిమంది ఖైదీలుగాచిక్కిరని తెలియుచున్నది

నైజాము నిర్బంధములోలేడనీ, ఆయన ఎక్కడికో పారిపోయినాడనుమాట అబద్ధమనీ ఒక సైనికాధికారి చెప్పెను

కలకత్తా, సెప్టెంబరు 18 నేపాల్ వచ్చే సంవత్సరం ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వమునకు దరఖాస్తు పెట్టుకుంటుందని, కలకత్తాలో ఉన్న నేపాల్ ప్రభుత్వ కార్యాలయోద్యోగి ఒకరు నేడు చెల్లడించెను

"చట్టబద్ధులై వర్తించువారెవరూ భయపడనవసరంలేదు"

హైదరాబాద్ ప్రజలకు భారత మిలిటరీ గవర్నర్ చౌదరీ అభయం

హైదరాబాద్, సెప్టెంబరు 18 "హైదరాబాద్ సంస్థానమునకు మిలిటరీ గవర్నర్‌గా నియోగింపబడిన 'మేజర్ జనరల్ జె యన్ చౌదరీ నేటిరాత్రి హైదరాబాద్ రేడియోద్వారా ప్రసంగించుచూ, అత్యంత ఆందోళనతో కూడుకొన్న కడచిన వారమరోజులలోనూ, సంస్థాన ప్రజలు క్రమశిక్షణ కాంతవర్తనులై మెలగినందులకు, అభినందించెను

"భారత యూనియన్ సేనలచేతులలో, సంస్థాన ప్రజల ప్రయోజనములు సురక్షితముగా నుండునని, చట్టబద్ధులై వర్తించు ప్రజలందరికీ-హిందు ముస్లిం, సిక్కు, క్రిస్టియన్ మొదలైన అన్ని మతముల వారికీ - నా ప్రభుత్వము న్యాయము కలిగించునని, సంస్థాన ప్రజలు నమ్మల్ని మాచి భయపడ నవసరం లేదని నేను అభయ మొసంగుచున్నాను" అని మేజర్ జనరల్ చౌదరి స్పష్టము చేసెను

"దక్షిణ భారతప్రాంత సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ మహారాజ రాజేంద్ర సింహాజీ ఉత్తర్వు ప్రకారం, నేను, హైదరాబాదు సంస్థానమునకు మిలిటరీ గవర్నరుగా నియోగింపబడితిని"

"భారతసేనలు బాధ్యత యావత్తు ఒప్పగించుకొనగలిగేటంతవరకూ, హైద్రాబాద్ సేనాపతి ఎల్ ఎడ్రూస్, నా ఆజ్ఞానువర్తనుడై హైదరాబాద్ సికింద్రాబాద్ నగరములలో శాంతిభద్రతలను కాపాడుచుండును"

జనరల్ రాజేంద్రసింహాజీ నేటి రాత్రి పూనాకు వెళ్లుచున్నారు హైద్రాబాద్ భవిష్యత్ పరిపాలనా విధానముపై ఏజంటు జనరల్ మున్షీతో సంప్రతించిరి

పాకిస్థానులో సైన్యవిస్తరణ

కరాచి, సెప్టెంబరు 18 పాకిస్థాన్ నేవల్ గార్డ్స్ దళములలో, ఎప్పుడు ఏదళము అవసరమని తోచునో అప్పుడు దానిని పాకిస్థాన్ సైన్యంలో చేర్చుటకు వీలుగా పాకిస్థాన్ ప్రభుత్వం ఉత్తర్వు చేసినది సైన్యంలో చేరినసేవల్ గార్డ్స్ దళము చేరిన లేదీ లగాయతూ ఆరు నెలలు సేవలో ఉండును

రాజేంద్ర సింహాజీకి అభినందనలు

రాజాజీ అభినందనలేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 హైదరాబాద్ వ్యవహారములో, భారత సైనికులు, సైనికోద్యోగులు అత్యద్భుత క్రమశిక్షణను, సామర్థ్యమును ప్రదర్శించినందుకు ప్రశంసించుచూ గవర్నర్ జనరల్ భారత సర్వసేనానికి ఒక లేఖ వ్రాసెను

"తమ ఉత్తమ సంప్రదాయములకు లోనై గౌరవము కలిగి, అత్యద్భుత క్రమశిక్షణతో, ఆత్మనిగ్రహముతో, సామర్థ్యముతో, హైదరాబాద్ వ్యవహారమును త్వరలో విజయోపేతంగా ముగింపుకు తెచ్చినందులకు, లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహాజీకి, ఆయన క్రింద పనిచేయు సైనికోద్యోగులకు, సైనికులకు అభినందనలను అందచేయండి" అని భారత సర్వసేనానికి, గవర్నర్ జనరల్ లేఖ వ్రాసెను

మద్రాసు గవర్నరు అభినందన

చెన్నపట్నం, సెప్టెంబరు 18 హైదరాబాదు చర్యలు జయప్రదంగా ముగించినందుకు గవర్నర్ జనరల్ శ్రీ రాజాగోపాలాచారిగారికి, దక్షిణ భారత సైన్యాధిపతి మహారాజా రాజేంద్ర సింహగారికి, మద్రాసు సబ్ ఏరియా సైన్యాధిపతి రుద్రగారికి మద్రాసు గవర్నరు భావనగర్ మహారాజాగారు అభినందన సందేశములు పంపిరి

భారతసేనల విజయ ప్రశంస

బరంపురం, సెప్టెంబరు 18 హైదరాబాదులో విజయవంతమైన పోలీసు చర్యలను జరిపినందుకు సర్వసేనానికి, భారత సైనికులకు, సైనికోద్యోగులకు అత్యద్భుత క్రమశిక్షణను, సామర్థ్యమును ప్రదర్శించినందుకు ప్రశంసించుచూ గవర్నర్ జనరల్ భారత సర్వసేనానికి ఒక లేఖ వ్రాసెను

"తమ ఉత్తమ సంప్రదాయములకు లోనై గౌరవము కలిగి, అత్యద్భుత క్రమశిక్షణతో, ఆత్మనిగ్రహముతో, సామర్థ్యముతో, హైదరాబాద్ వ్యవహారమును త్వరలో విజయోపేతంగా ముగింపుకు తెచ్చినందులకు, లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహాజీకి, ఆయన క్రింద పనిచేయు సైనికోద్యోగులకు, సైనికులకు అభినందనలను అందచేయండి" అని భారత సర్వసేనానికి, గవర్నర్ జనరల్ లేఖ వ్రాసెను

విజయవాడ పౌరపాలక సంఘం తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 16 ఈ పురపాలక సంఘంవారు నిన్న సమావేశమై, నిజాం సంస్థానములోనికి సేనలు నడిపించినందుకు భారత ప్రభుత్వమును అభినందించుచు ఒక తీర్మానము చేసిరి

సైనికచర్యపై కమ్యూనిస్టు పార్టీ విమర్శ

బొంబాయి, సెప్టెంబర్ 18 హైదరాబాదుపై భారతప్రభుత్వం జరిపిన సైనిక చర్యల గురించి కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటన కావించెను హైదరాబాదులో భారతీయసేనలు ప్రవేశించుటతో, నైజాం పరిపాలన అంతమొందగలదని, అమాయకులైన సంస్థాన ప్రజలు ఇప్పటికీ హృదయ పూర్వకంగా విశ్వసించుచున్నారు మధ్యయుగముల నాటి సామంత వ్యవస్థకు ఇది స్వస్తివాచకం కాగలదనీ, తమకు ఈ దాస్యమునుండి త్వరలోనే మోక్షము లభించగలదనీ, వారు గంపెడంతఆశతో ఉన్నారు భారతప్రభుత్వం ఈ సైనికయాత్రను కేవలం ఒక శాంతిరక్షణయాత్రగానే పరిగణించుచున్నదిగాని ప్రజాదాస్య విమోచనోద్యమంగా పరిగణించలేదు నైజాంను సింహాసనచ్యుతునిగా చేయుట, మధ్యయుగములనాటి పరిపాలనావ్యవస్థను విచ్ఛేదం చేసి ప్రజలను దాస్యశృంఖలలనుండి విడిపించుట, భారతప్రభుత్వముయొక్క లక్ష్యములు కావని విశ్వసించ రాజకార్లకు ఉద్యోగస్థులు చెప్పుటవరకే తమకర్తవ్యమని భారతప్రభుత్వము పరిగణించుచున్నది

కాశ్మీర్ మధ్యవర్తి సంఘం

నివేదిక రచనకు సమావేశం

శ్రీనగర్, సెప్టెంబరు 18 జమ్మూ ప్రాంతంలో పర్యటించుటకు వెళ్లిన కాశ్మీర్ మధ్యవర్తిసంఘసభ్యులు, రెండురోజుల తర్వాత నేడు శ్రీనగర్ చేరుకున్నారు పశ్చిమ కాశ్మీర్ శత్రు ప్రాంతమునకు వెళ్లిన ఇద్దరు సభ్యులుకూడ నేడు శ్రీనగర్ వచ్చిరి సభ్యులంతాకలిసి నేడు మధ్యాహ్నం, తామింత రకూ శ్రీనగర్, రావల్పిండిలలో చేసిన కార్యక్రమమును కూర్చి చర్చించిరి జమ్మూనుండి వెళ్లిన సభ్యులు పాకిస్థాన్ సరిహద్దులోని సుచేతఘర్ గ్రామమునకు వెళ్లి ఆ ప్రాంతములో దుండగీండ్రుజరిపిన ధ్వంసకాండనంతను స్వయంగా తిలకించిరి నర్రోతలో భారత ప్రభుత్వము నడుపుచున్న రక్షణార్థి శిబిరమును, అందలి 20 వేలమంది రక్షణార్థులను దర్శించి వారి విషాదగాథలను సభ్యులాలకించిరి 90 వేల మంది ప్రజలు దుండగీండ్రవశంలో ఉన్నారనీ, వారిని విడిపింపవలసినదనీ కాంతిశీకుల ప్రతినిధి ఒకడు సభ్యులను కోరెను జమ్మూకు 20 మైళ్లు తూర్పుగాఉన్న ఆఖ్నూర్ గ్రామమును కూడ వారు దర్శించిరి

నేటి సంఘసమావేశములో వారు తమ తాత్కాలిక నివేదిక పూర్తి చేయుదురు దీనిని వారు భద్రతా మండలికి నివేదించెదరు యూరప్‌కు తమ తిరుగు ప్రయాణపు ఏర్పాట్లను కూడ వారు చర్చింతురు

కాశ్మీర్ యుద్ధం

శ్రీనగర్, సెప్టెం 18 కిషన్ గంగా నదిని దాటి టిథ్వాల్ రంగంలోని మనఅగ్రదళముల వెనుదొక్కునటకు మార్టార్లు, బ్రెన్ తుపాకులతో వచ్చిన వందమంది శత్రువులను, భారత సేనలు నిన్న నది ఆవలకు తరిమివేసినవి శత్రువులలో 7 గురు మరణించిరి గాయపడిన 10 మంది నివారు ఈడ్చుకొనిపోయిరి

టిథ్వాల్ లోయనుండి శత్రువులను మనవారు తన్నివేసి నప్పటినుండీ, వారు కమనీగంగనుదాటి మనవారిపై పడుటకు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలులైరి టిథ్వాల్ నుండి తాజాగావచ్చిన వార్త ప్రకారము అక్కడ సామాన్య పౌరజీవితము యథాస్థితికివచ్చి, భారతసేనల సహాయముతో గ్రామీయులు స్వవసాయకృత్యములను సాగించుకొనుచున్నారని తెలియుచున్నది పీర్ పంజాల్ కనుమప్రాంతంలో, కాశ్మీర్ సంస్థానసేనలు, ఒక శత్రుమురా సెగుర్కొని 7 గురిని చంపినవి

శ్రీనగర్, సెప్టెంబరు 17 కాశ్మీర్ పౌరసెన్యం దినదిన ప్రవర్ధమానంగా పెరిగిపోవుచున్నది సైనిక సమీకరణ కార్యాలయములు మీదికి ప్రజలు ఎగబడుచున్నారు కాని ప్రస్తుతం ఈ సైన్యంలో 4 వేలమందిని మాత్రమే చేర్చుకొందురని తెలియుచున్నది

"సాటిలేనివ్యూహరచన"

సర్వసేనాధిపతికి సర్దార్ పటేల్ లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 హైదరాబాద్ పై సైనిక చర్యలు జయప్రదముగా ముగిసినందులకు, భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, భారత సైనికోద్యోగులను, సైనికులను, రాయల్ ఇండియన్ విమానదళ ఉద్యోగులను సైనికులను ప్రశంసించుచూ, సర్వసేనానికి, విమానదళాధిపతికి సందేశములు పంపెను

భారత సర్వసేనాని రాయ్ బూచర్‌కు సర్దార్ వల్లభాయ్ పటేలు అనందన లేఖ పంపెను "హైదరాబాద్ పై సైనిక చర్యలు అమితవేగముగను, ఆత్యంత సైపుణ్యముతోను నిర్వహింపబడినందులకు, మనలను నిశితముగా విమర్శించువారు కూడా ప్రశంసించకుండా ఉండలేర సామర్థ్యంలోనూ వ్యూహరచనలోనూ, సమగ్రమైన సహకారములో హైదరాబాద్ సైనిక చర్యలు సాటిలేనివిగా చరిత్రలో లిఖింపబడునవటలో నాకేమాత్రమూ సంశయములేదు తమ ఘనకార్యములు నభివర్ణించు మహోజ్వల చిత్రకళ భారతచరిత్రలో ఒక అధ్యాయమును చేర్చినది మీకు, మీ ద్వారా, యీ కార్యకలాపములలో పాల్గొన్నవారందరికి, నా హృదయగత అభినందనలను పంపుకొనుచున్నాను

రాయల్ విమానదళాధిపతి, మార్షల్ హామస్ ఎంపిర్టను అభినందించుచూ సర్దార్ పటేల్ యీ సందేశము పంపెను "హైదరాబాద్ పై సైనిక చర్యలను విజయోపేతముగా ముగించినందులకు, రాయల్ ఇండియన్ విమానదళములోని ఉద్యోగులకు, సైనికులకు నా హృదయగత అభినందనలను పంపుచున్నాను శత్రు దళములోనున్న మన విమానములు కొన్నిటిని, కీలకములగు కీయమైయున్న పెట్టి మీరు నాశనముచేయుటకు కష్టతరమయ్యే ప్రయోగమును పనిని నిర్వహించినది సామర్థ్యంలో నూ శక్తిలోనూ, మన విమానబలము అభివృద్ధి నొందుచున్నది"

దక్షిణ భారతప్రాంత సర్వసేనాని, లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహాజీకి, మేజర్ జనరల్ చౌదరికి హైదరాబాద్ లో భారతప్రభుత్వ ఏజెంట్ జనరల్ అయిన మాయం ముజ్తబాద్వారా సర్దార్ పటేల్ అభినందన సందేశముపంపెను

భారత విమానదళం సైనికార్టల్ ముజ్తబాకూడా సర్దార్ పటేల్ స్వయముగా అభినందనసందేశము పంపెను.

బి. బి. సి. భారత వ్యతిరేక ప్రచారం

నాగపూర్‌లో 10 వేల మంది అసమ్మతి ప్రదర్శన

నాగపూర్, సెప్టెం 18 హైదరాబాద్ విషయంలో, బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్, తీవ్రముగా భారత వ్యతిరేకప్రచారము సాగించుచున్నందులకు, అసమ్మతి సూచకముగా 10 వేలమంది ప్రజలు, నేటిరాత్రి నగర ప్రధాన వీధులలో ప్రదర్శన జరిపిరి దాదాపు ఒక మైలుపొడుగున ఈ ప్రదర్శనలో నగరములోని వివిధ ప్రాంతముల ప్రజలు పాల్గొనిరి ప్రదర్శన జ్ఞాగంటలసేపు జరిగెనని పోలీసు బోక్యం కల్పించుకోలేదు బ్రిటిష్ రాజకీయవేత్తలది విషపూరిత రాజకీయ తంత్రాంగమని ఆరోపించుచూ, ప్రదర్శకులు భారతప్రభుత్వము పక్షంలోనుగా తోడ్పడుమని కోరుచూ ప్రకటనలిచ్చి ఈ ప్రదర్శకులలో ప్రముఖ కాంగ్రెసు నాయకులు, తిలక్ రాజ్ పార్టీ నాయకులు ఉన్నారు

పాలస్తీనాపై సైనికచర్య

ఆలోచించుటకు భద్రతామండలి సమావేశము

లండన్, సెప్టెంబర్ 18 యూదు ఆక్రమిత కెరూసలెం భాగములో నిన్న హత్యచేయబడిన ఐక్యరాజ్య మధ్యవర్తి కౌంట్ బెర్నాడోట్ పూనే సోమవారం నండీ, అతని ప్రధాన కార్యకర్త డా॥ రాల్ఫ్ బంచ్ పనిచేయునని తెలియుచున్నది

బెర్నాడోట్ మృతకళేబరం నేడు హైఫాకు గొంపోబడినది

బెర్నాడోట్ హత్యకు కారకులైనవారిని శిక్షించుటకు ఇస్రాయిల్ ప్రభుత్వము కఠినచర్యలను తీసుకోగలదని ఇస్రాయిల్ విదేశాంగమంత్రి మోషే షెర్టాక్ నేడు హామీ ఇచ్చెను పాలస్తీనాపై అన్ని రాజ్యములూకలిసి మిలిటరీ చర్యలు తీసుకోవలెనను ప్రతిపాదనను చర్చించుటకు భద్రతామండలి నేడు అత్యవసరముగా సమావేశమయినది నేటి సమావేశములో 11 గురు ప్రతినిధులూ బెర్నాడోట్ గుణగణములను ప్రశంసించుచు విషాద ఉపన్యాసముల నిచ్చిరి వారిలో చాలమందికి అతనితో స్నేహ బాంధవ్యమున్నది

తాను మరణించినచో తన ఖననసంస్కారమెట్లు జరుగవలెనో బెర్నాడోట్ పాలస్తీనాకు వచ్చుముందు స్వీడన్‌లో కొన్ని ఆదేశములు నిచ్చెను అతని బంధువులు మృతుని కళేబరమును పాలస్తీనాలో పాతిపెట్టి, భస్మమును స్వీడనుకు తేవలెనని అభిప్రాయపడుచున్నారు

హత్యకు కారకులని ఆరోపింపబడిన "స్టెర్న్" ముఠావారిని అందరినీ అరెస్టు చేయుటకు నేడు ఇస్రాయిల్ ప్రభుత్వము ఆజ్ఞల నిచ్చినది. అవసరమైతే తుపాకులతో కాల్చుటకు గూడ అధికార మివ్వబడింది నాలుగు మంది అప్పుడే అరెస్టు చేయబడిరి కెరూసలెం యూదుప్రాంతమంతటికాకర్ఫ్యూ ఆజ్ఞలలో ఉన్నది స్టెర్న్ ముఠాను అణచుటకు ప్రభుత్వమువారు యూదులంతా ఐకమత్యముతో సహకరింపవలెనని ఇస్రాయిల్ ప్రభుత్వము విజ్ఞప్తి చేసినది

ఐక్యరాష్ట్ర కార్యదర్శి ట్రిగ్వే లీ పాలస్తీనా సమస్యను పారిస్ సమావేశపు ఎజెండాలో చేర్చుటకు నేడు నిశ్చయించెను

బెర్నాడోట్ హత్యపై ప్రపంచమంతటినుండీ భీతిత్రస్తభావము, క్రోధము వెల్లడింపబడినవి స్వీడన్‌రాజు, తనదగ్గరబంధువైన బెర్నాడోట్ హత్య వినగానే దుఃఖించి విలపించుడయ్యెను స్వీడిష్ ప్రజలందరు, మానవ సేవాపరాయణుడైన బెర్నాడోట్ హత్యపై తీవ్రక్రోధమును ప్రకటించిరి బెర్నాడోట్ మరణము గాంధీజీ మృతివలె నున్నదని ఒక ఫ్రెంచిపత్రికలో ఉపమించబడెను

బెర్నాడోట్ కార్యభారమును నేటి నుండీ స్వీకరించిన డా॥ బంచ్ ఈహత్యకు ఇస్రాయిల్ ప్రభుత్వమే బాధ్యత వహింపవలసిఉన్నదని మోషే షెర్టాకు తెలియజేసెను

స్టెర్న్ ముఠాసభ్యు డొకడు నేడు టెల్ అవీవ్ లో హత్యపైవ్యాఖ్యానించుచు స్టెర్న్‌పార్టీ హత్యకు కారణమని తనకు తెలియదనీ, ఏమైనా హత్య జరిగినందుకు తాను సంతోషిస్తున్నానని అన్నాడు

పండిట్ నెహ్రూ సంతాప సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 బెర్నాడోట్ ఘోర హత్యకు విచారించుచు భారత ప్రధాని నేడు తన తరపున, భారత ప్రభుత్వం తరపున ప్రజల తరపున సమితి కార్యదర్శి ట్రిగ్వేలీకి సంతాప సందేశమును పంపెను

మాలటోవ్ తో మిత్రమండలి ప్రతినిధుల చర్చ

మాస్కో, సెప్టెంబర్ 18 పాశ్చాత్య మిత్రమండలి ప్రతినిధులు తిరిగి యీరోజు సాయంకాలం 5 గంటలకు క్రెమ్లిన్ భవనమునకు వెళ్లి, సోవియట్ విదేశాంగ మంత్రి మాలటోవ్‌తో రెండున్నర గంటలు సమాలోచించిరి జర్మనీ ప్రతిష్ఠంభనపై సోవియట్ అధికారులతో, పాశ్చాత్య మిత్రమండలి ప్రతినిధులు క్రెమ్లిన్ భవనమునకు వెళ్లి సూచించుటయిది పదమూడవ పర్యాయము

ఈ సమావేశమునకు ముందు సమావేశానంతరము, మిత్రమండలి ప్రతినిధులు అమెరికన్ రాయబారి కార్యాలయములో కలుసుకొని చర్చలు జరిపి, నేటి సమావేశ ఎర్యవసానమునకు తగు నిర్ణయములను, లండన్ వాషింగ్టన్ పారిస్ నగరములకు పంపిరి ఇదే ఆఖరు సమావేశమా లేక యీముందు కూడా యీ సమావేశములు జరుగునో, స్పష్టలేదు, అమెరికన్ ప్రతినిధి నిరాకరించెను

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

(స్వకీయ విలేఖరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 17 పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నేడిద్దట శ్రీ కొమ్మూరి సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగెను 149 మంది సభ్యులు హాజరైరి మొదట అధ్యక్షుడు ప్రస్తుత ఎన్నికలు వాయిదా వేయుటకు కారణములు తెల్పిరి

శ్రీ భూపతిరాజు సుబ్బరాజుగారు ఈ జిల్లాలో రాజకీయ మజాలలో సామరస్యం కలిగించుటకొరకు తాము వీరమాపనేని వెంకటనారాయణగారు జిల్లాలో పర్యటనచేసినారని, ఇంకా సామరస్య భావం సభ్యులలో కలుగలేదనియు, కాబట్టి ప్రస్తుత ఎన్నికలు వాయిదావేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టిరి వీరమాచనేని వెంకటనారాయణగారు తీర్మానాన్ని బలపర్చిరి

దంతులూరి నారాయణరాజు, అల్లూరి సత్యనారాయణరాజు నడింపల్లి తిరుపతిరాజు, వడ్డపట గంగరాజు, మూల్పూరి రంగయ్యగార్లు ఏ అవాంతరములు వచ్చినప్పటికి ఎన్నికలు వాయిదా వేయుటకు వీలు లేదని ఉపన్యసించిరి

మూగంటి సీతారామదాసు, సత్తిరాజు రామమూర్తి, గొట్టిముక్క రామచంద్రరాజుగార్లు ఎన్నికల వాయిదా తీర్మానానికి అనుకూలంగా మాట్లాడిరి కొమ్మా వెంకట్రాయనారాయణగారు నిజాం ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సమావేశం జరగడం ఉచితంకాదని, సమావేశమును కాలనిర్ణయం లేకుండా వాయిదా వేసిరి రామచంద్రరాజుగారు వాయిదా తీర్మానాన్ని సమర్థించుచు ప్రసంగించిరి గొట్టిముక్కల వెంకన్నగారు చెన్నరాష్ట్ర శాసనసభలో కూడా యీ పరిస్థితులలో జమీందారీ బిల్లు చర్చ వాయిదా వేయుదురని తెలిపిరి తదుపరి అధ్యక్షులు కొంతమంది సభ్యులు సభలో నుంచి వెళ్లిపోయిరి

'రెండవ సమావేశం'

ఎన్నిక వాయిదాకు ప్రాతికూల్యము చూపిన సభ్యులు 8 మంది అచ్చటనే గడ్డపట్ల గంగరాజుగారి అధ్యక్షతను సమావేశం జరిగి

జిల్లా కాంగ్రెసు సంఘంలోని 8 శాఖా స్థానాలకు యీదినమే వారని ఏకగ్రీవంగా ఎన్నుకొనిరి గెడారు నాయకులు, కమ్మల సుబ్బయ్య, కమ్మల మానిక్యం, చింతలపాటి రాజశేఖరమూర్తిరాజు, ఎర్రసేని కొండేశ్వరరావు, మెదలైనవారు

ఎన్నికలు

తర్వాత కార్యవర్గ ఎన్నికలు జరిగెను అధ్యక్షుడుగా అల్లూరి సత్యనారాయణరాజు, ప్రధాన కార్యదర్శిగా గెడా రఘునాయకులు, ఎన్నికల సంయుక్త కార్యదర్శులు, శోధికారి, కార్యనిర్వాహక సభ్యులు, ఎన్నికల న్యాయసభ్యులను కూడ ఎన్నుకొనడమైనది,

క్రొత్త అధ్యక్షుని ప్రశంసించుచు గంగరాజు, బాపినీడుగార్లు మాట్లాడిరి అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరాజు గారు ప్రసంగించుచు తమను అధ్యక్షుడుగా ఎన్నుకొన్నందుకు అభినందనములు తెల్పి తాము స్వాధీనమైనంతవరకు సామరస్యభావంతో సభ్యులందరితో కలిసి పని చేస్తామని, ఒకవేళ తమపై సభ్యులకు అయిష్టతకలిగితే వెంటనే ఈస్థానానికి రాజీనామా యిస్తారని తెలిపిరి

రాత్రి 8½ గంటలకు సభ ముగిసెను

కార్పొరేషన్ గుంటూరు

నరసింహారావుగారి ఎన్నిక

చెన్నపట్నం, సెప్టెంబరు 18 మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్‌లో ఆంధ్రవాణిజ్యసభ ప్రతినిధిగా శ్రీ గుంటూరు నరసింహారావుగారు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారు

బరంపురం

సెప్టెంబరు 15 ఈ తాలూకా (ఆంధ్ర) కాంగ్రెస్‌కు ఎం. వి. రమణారావు అధ్యక్షుడుగ, జె. వి. రమణమూర్తి కార్యదర్శిగ ఎన్నిక అయిరి

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 18 అక్టోబరు 31 / డిసెంబరు 31 66/ 91 07 మార్చి 30 88/30 90 మే 30 67/ జూలై 29 90/ అక్టోబర్ 27 51/ 27 53 డిసెంబర్ 27 35/

మిడ్లింగ్ హోజరు 32 12

అక్టోబరు (గరిష్ఠధర) 31 45

(కనిష్ఠధర) 31 22

డచ్చి-ఇండోనీసియన్ తగాదా

శాంతియుతముగా పరిష్కార మగునను ఆశ

బటేవియా, సెప్టెంబరు 18 'డచ్చి-ఇండోనీసియన్ రిపబ్లిక్ తగాదా శాంతియుతముగా పరిష్కార మగునని నాకు ఆశలు మెండుగా కలవు' అని ఇండోనీసియాలో ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిసంఘ అమెరికన్ సభ్యుడు మెరల్ క్లోక్రన్ నేడు చెప్పెను ఈయన నిన్న ఇండోనీసియన్ రిపబ్లిక్ అధ్యక్షులను డా॥ సుకార్నోగారిని దర్శించి మాటాడియుండెను

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య

బొంబాయి, సెప్టెంబరు 18 దక్షిణాఫ్రికా భారతీయుల పరిస్థితినిగూర్చి భారత విదేశాంగ అధికారులతో చర్చించుటకు దక్షిణాఫ్రికా భారతీయునాయకుడు సాంబ్జీ రుస్తుజీ వచ్చేవారం ఇక్కడినుండి ఢిల్లీకి బయలుదేరును

ఈ వెలాఖరులో జరుగవలసిన తన లండన్, పారిస్ ప్రయాణము ఢిల్లీ సలహాలపై ఆధారపడి యుండునని రుస్తుంజీ నేడొక ఇంటర్వ్యూలో అన్నాడు

పోర్చుగీస్ తూర్పు ఆఫ్రికాలోనిభారతీయ వర్తకులు పోర్చుగీసు జాతీయులనే ముప్పాతికవంతు వరకూ తమ ఉద్యోగులుగా నియమింపవలెనని పోర్చుగీసు ప్రభుత్వము చేసిన ఆజ్ఞవలన భారతీయ వర్తకమునకు చాల నష్టము కలుగుననీ, పోర్చుగీసు ఉద్యోగులను భరించుట ఆర్థికంగా కష్టం కనుక వర్తకం నిలిచిపోవచ్చునని, ఈ సమస్యను గూడ తాను ఢిల్లీ అధికారులతో సంప్రదించెదననీ రుస్తుంజీ ఎల్లడించెను

పోర్చుగీసు గోవా ప్రభుత్వపు హడలు

బొంబాయి, సెప్టెంబరు 18 గోవాలోని పోర్చుగీస్ ప్రభుత్వము, తనపోలీసు, మిలిటరీదళములలో ఉన్న భారతీయులు తిరుబాటుచేయనున్నారనే భయంతో మరారాదళములను బర్తరఫ్ చేయుచున్నదని బొంబాయిలోని గోవా జాతీయ కాంగ్రెసుకు వర్తమానం వచ్చినది గోవాపై తమ అధికారం నిలబెట్టుకొనుటకు, పోర్చుగీసువారు ఎక్కువగా తమ ఆఫ్రికన్ పోలీసులైన, మిలిటరీలైన ఆధారపడుచున్నారు ప్రస్తుతం గోవాలో ఆఫ్రికన్ జాతీయుల దళములు 4 ఉన్నవి

పోర్చుగీస్ ఇండియాను రక్షనదులు ప్రవహించకుండా వదలమని గత సంవత్సరం డంబాలుకొట్టిన గోవా పోర్చుగీసు మంత్రి కాప్టెన్ గ్యూట్‌ను పోర్చుగీస్ నియంత డా॥ సాలాజార్ లిస్బన్‌కు పిలిపించెనని, హైదరాబాదు కరణాగారితో ఏర్పడిన పరిణామములను గూర్చి చర్చించుటకే అతడు పిలువబడెనని గోవా జాతీయ కాంగ్రెసు తెలుపుచున్నది

గిరిపార్శ్వం విరిగి పడుటవల్ల 500 మంది మరణము

60 యిండ్లు గల గ్రామనాశము

గౌహాతి (అసామ్), సెప్టెంబరు 18 — సాదియా సరిహద్దు ప్రాంతములలో సెప్టెంబరు 15 న కొండపార్శ్వం విరిగి క్రింద పడుటవల్ల పురుషులు, స్త్రీలు, పిల్లలు 500 మంది మరణమువాతబడినని అధికార వర్గములద్వారా తెలియుచున్నది ఇంత ఘోరమైన గిరిపార్శ్వనిపాతం యిటీవలయెప్పుడు జరిగియుండలేదు దాని పొడవు నాల్గుమైళు, వెడల్పు ఒకమైలుగానుండెను దాదాపు 60 యిండ్లు గల గ్రామమంతయు రాళ్లక్రింద కూరుకొనిపోయెను ఆ గ్రామములో మకాముచేయుచుండిన సాదియా సరిహద్దుప్రాంతముల అసిస్టెంట్ పొలిటికల్ ఆఫీసరుకవబడుటలేదు గిరిపార్శ్వనిపాతంలో ఆయన మరణించియుండునని భయమందుచున్నారు గిరిపార్శ్వనిపాతమునకు పూర్వము భయంకరమైన శబ్దము వినిపించెనని, చాలామంద అదృష్టవంతులైనవని అధికారుల ద్వారా వచ్చిన వార్త తెలుపుచున్నది కొన్ని మైళ్ళదూరమున నున్న మరియొక గ్రామమునకు గూడ నష్టము కలిగెనని చెప్పుచున్నారు ఆ ప్రే

తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలు

కావలి

సెప్టెంబరు 14 ఈ తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలు నేడిచ్చట జరిగెను వేమిరెడ్డి అయ్యపరెడ్డి అధ్యక్షుడుగ ఎన్నిక అయ్యెను కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను ఎంచుకొను అధికారము ఆయన కిచ్చబడెను

ఇచ్ఛాపురం

సెప్టెంబరు 15 ఈ తాలూకా కాంగ్రెసుకు ఈ సంవత్సరము బల్లెడు అప్పలస్వామి అధ్యక్షుడుగ, అరిశి కామరాజు రెడ్డి ఉపాధ్యక్షుడుగ, చెందాళం వెంకట జగన్నాథరావు ప్రధాన కార్యదర్శిగ, జి. ఎస్. బి. పాయి, గాలి లక్ష్మీనారాయణ రెడ్డి సహాయ కార్యదర్శులుగ, పండా రంగస్వామి కార్యాలయ కార్యదర్శిగ, అరంగి బలరామమూర్తి, చెందాళం రామకృష్ణ, దట్టి రాజన్న, చెందాళం అచ్చయ్య, బర్లెడ వెంకయ్య, పిన్నింటి రామన్న శర్మ కార్యవర్గ సభ్యులుగ ఎన్నిక అయిరి

చికాకోల్

సెప్టెంబరు 14 ఈ ఏడాది ఈతాలూకా కాంగ్రెసుకు తిమ్మసేని పాపారావు అధ్యక్షుడుగ, గుడ్ల వెంకటరమణయ్య కార్యదర్శిగ, గుత్తావల్లి నారాయణ సంయుక్త కార్యదర్శిగ కిల్లి సూర్యనారాయణ, కర్లు అప్పారావు, భోగి శ్రీరాములు వేదవల్లి నరసింహం, బొడ్డుపల్లి రామమూర్తి నాయుడు, సువ్వాడ పన్నాసి అప్పారావు, కర్రా సూర్యనారాయణ కార్యవర్గసభ్యులుగ ఎన్నిక అయిరి

వి చల్లమయ్య అనువాడు గుంటూరు నుండి 25 పడుల బియ్యం వెంట వాల్తేరు ప్యాసింజరులో తెచ్చినందుకు మదరాసు మేజిస్ట్రేటు రూ 50 బరిమానా విధించిరి

బర్మా మాజీ విదేశాంగ మంత్రి యు టిన్ టట్ హత్య

చేబాంబువిసిరి హంతకుని పలాయనం: దేశంలో ప్రమాదస్థితి ఏర్పడినట్లు ప్రకటన

లండన్, సెప్టెంబరు 19 మాజీ బర్మీస్ విదేశాంగమంత్రి యు-టిన్-టట్ నేడు మరణించనని లండనునందలి బర్మీస్ రాయబార న్యాయవారు ప్రకటించిరి

యు-టిన్-టట్ ప్రధానమైన ఒక రంగూన్ రాజమార్గములో కారులో వస్తుండగా ఎవ్వరో తెలియని ఒకాగంతుకుడు ఆతని కారుపై చేతిబాంబు విసిరి ఆతని హత్యచేయ ప్రయత్నించెను ఆతనికి బలమైన గాయములు తగిలెను చేతిబాంబు విసిరి హంతకుడు తప్పించుకొని పోయెను రాజకీయ కారణములవల్ల యు-టిన్-టట్‌పై చేతిబాంబు విసిరిరని, తిరుబాటుదారు ఏజంటు ఈ పని చేసియుండునని పరిశీలకులు తెలుపుచున్నారు

1947 సం॥ ములో బర్మా అధినివేశ ప్రతిపత్తి పొందిన తరువాత టిన్-టట్ లంగములో ప్రధాన బర్మీస్ సైనికదళ నగరమైనందున 15 రోజుల లోపుగా ఆతని బర్మా రప్పించుకొని శాఖసేనా మంత్రిగా నియమించిరి గత సంవత్సరం జూలైలో జనరల్ ఆంగ్ సాన్‌ను, ఆతని మంత్రివర్గములోని వారిని హత్యచేసిన తరువాత యేర్పడిన మంత్రి వర్గములో ఆయన విదేశాంగ మంత్రిగా నుండెను, బర్మాలో సైనికస్థితి విషమముగా నుండుటచేతయు-టిన్-టట్ లవ మంత్రిత్వమును విస్తరించి న్యాయములో ఉద్యోగము స్వీకరించెను ఈయన అత్యంత ప్రతిభావంతుడు భారిష్టర్, ఆర్థిక శాస్త్రవేత్త, సైనికాధికారి ఈయనను హత్యచేయు ప్రయత్నములు రెండు సార్లు విఫలమై యుండెను

బర్మాలో ప్రమాద పరిస్థితి

రంగూన్, సెప్టెంబరు 18 బర్మా యూనియనునందంతట ప్రమాద పరిస్థితి యేర్పడినదని బర్మీస్ అధ్యక్షుడు నేడు ప్రకటించెను దేశములో పరిస్థితులు అల్లకల్లోలముగా నుండుటచేత ఆయన ఈప్రకటన గావించెను డెల్టాప్రాంతములోతిరుగుబాటుదార్లు మట్టుపెట్టినచో వేలు అనిచిన పట్టణ రక్షణకై సైనికులు పంపబడిరని నేటి ప్రభుత్వ ప్రకటన తెలిపెను

షెల్లో ప్రాంతములోను, పుజిల్లాలోను ఇనసీన్ జిల్లాలోను, రంగూన్ పెలుపలి పరిసరములలోను ప్రభుత్వ సైనికులకు తిరుగుబాటుదార్లకును స్వల్పయుద్ధములు జరిగెనని ప్రకటన తెలిపెను

నిజాం స్వయంగా ఢిల్లీకి రావలెనని భారతప్రభుత్వం పట్టుపట్టవచ్చు

సంస్థానాల సమైక్యతా సాధనలో సర్దార్ పటేల్ కృషి : ఢిల్లీవర్గాల ప్రశంస

('ఆంధ్ర పత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెం 18 "కాశ్మీరత్వయొక్కడికి—ప్రస్తుతం ఢిల్లీలో యొక్కడ చూచినా ఇదే ప్రశ్న వినిపిస్తున్నది నిజాం కరణాంతరిని గురించి నిన్న సాయంత్రం విన్నప్పటినుంచి ఢిల్లీ రాజధానిలో పట్టరాని ఉత్సాహంగా ఉన్నది ఈసైనికచర్యలు రేపోజాలైనా పట్టనందుకు అంతా ఆశ్చర్యపోతున్నారు లాయక్ అలీ, కాశీంరజ్వీలను దేశద్రోహుల కింద విచారించవలెనని ప్రతివారు ఒక్కుమ్మడిగా సూచిస్తున్నారు ఈవిషయం యింత త్వరగా ముగియటానికి ప్రధాన కారకులు సర్దార్ పటేల్, భారతసైన్యము అని అంతా ప్రశంసిస్తున్నారు సర్దార్ పటేల్ శౌర్యమే కనుక లేకపోయినట్లయితే రజ్వీ లాయక్ అలీలు హైద్రాబాద్ ప్రజలను యింకా పీడించుతుని తింటూ ఉండేవారనే అంతా అభిప్రాయపడుతున్నారు

పటేల్ కృషిప్రశంస

స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల 2 రోజులలో సర్దార్ పటేల్ భారత సంస్థానాల స్వరూపాన్నంతా పూర్తిగా మార్చివేసి భారతదేశాన్ని రాజకీయంగానూ, ఆర్థికంగానూ, రక్షణదృష్టిలోనూ అత్యంత బలవంతంగా చేయగలిగారు వానాటికీ తీవ్ర విమర్శలకు గురి అవుతున్న సెక్రూలా ప్రభుత్వపు ప్రతిష్ఠను ఇనుమడింపజేయుటలో హైదరాబాదు విజయం ఒక టానిక్ వలె పనిచేసినది ఇండియా పాకిస్థాన్‌ల కింబంధములను అభివృద్ధిచేయుటలోనూ ఈ సంఘటన ఎంతో ప్రాముఖ్యత వహించగలదు

ప్రపంచము బలమును, సాహసశౌర్యములనే గౌరవిస్తుంది కాని, సహృదయతతో పంపిన రాయబారులను లెక్కచేయదు హైదరాబాదులో భారతసైన్యాలు చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించి భారతదేశానికి ప్రపంచంలో అద్భుత గౌరవాన్ని సంపాదించినవి హైదరాబాద్ సంఘటన ఇంతవరకూ మనం అనుభవిస్తున్న విదేశాంగ విధానంలోపూరితమైనదనీ ఆబరకుసైనాకూడా మనకు సంబంధించిన అంశాలలో తటస్థంగా ఉంటున్నదనీ ఇక్కడ గ్రహిస్తున్నారు

నిజామే ఢిల్లీకి రావాలి

ఇక నిజాం తరఫున మధ్యవర్తుల నెవ్వరినీ భారత ప్రభుత్వం వ్యవహరించనివ్వకూడదనీ, నిజాముకు దుస్సలహాల నిచ్చియుద్ధానికి తయారుచేసిన అధికారులందరినీ పట్టించవలెనని ఇండియా ప్రభుత్వం పట్టుపట్టవన్నదని ఇక్కడ అనుకుంటున్నారు చెకటిగాల, విదేశాంగ వ్యవహారాలు, రక్షణ, రహదారి సౌకర్యాల విషయంలోనే కాక, నిజాము ఇంకా ఇతర విషయాలలోకూడా భారత ప్రభుత్వమునకు అధికారము దఖలు పరచవలసి ఉండునని తెలియుచున్నది సంస్థానములో శాంతి భద్రతలు పూర్తిగా ఏర్పడి భారతవ్యతిరేకవర్గము లన్నియూ పూర్తిగా నాశనము చేయబడునరకు, ఆంతరంగిక పరిపాలన విషయమై భారతదేశము సరిగా అజమాయిషీ చేయునని భావించబడుతున్నది భారత పత్రికలు (ప్రజాభిమతమును వ్యక్తము చేయుచున్నవి) హైదరాబాదులో ఇంకా చేయవలసినది ఉన్నదనీ, భారత ప్రభుత్వం తీవ్రచర్యలు గైకొనవలసి ఉన్నదనీ వ్రాయుచున్నవి

సేనలకు రాజేంద్ర సింగ్‌జీ సందేశం

పూనా, సెప్టెం 18 హైద్రాబాద్ నగరంలో భారతీయసైన్యములు నేడు విజయోత్సాహముతో ప్రవేశముచేసిన సందర్భమున దక్షిణప్రాంత సేనాని జనరల్ రాజేంద్రసింగ్‌జీ వారికి ఈక్రింది సందేశమంపెను సంస్థానములో శాంతిభద్రతలను నెలకొల్పి, మత్స్యలయోధులను మేతగులయూ అస్తి ప్రాణమానములను సంరక్షించుటకై హైద్రాబాద్‌లోకి ఎత్తివెళ్ళుల నివదిగా మీకు తొలిరోజున ఆదేశించడమైనది, మీమీద పెట్టిన ఈ శాంతిసంరక్షణ కార్యము యింకా సాంతముగా పూర్తికలేదు, పౌర పరిపాలనాధికారులకు బాసటగా వుంటూ మీ విశిష్టధర్మమును మీరు సక్రమంగా కొనసాగించగలరని నేను హృదయపూర్వకంగా విశ్వసించుచున్నాను

మీరు మీ క్రమశిక్షణనూ, దేశభక్తినీనూ విశిష్టరీతిని నిరతిశయంగా భారతీయ సైన్యములయొక్క ఉత్తమ సంప్రదాయములను పరువు పతిష్ఠగా నిలబెట్టుటకు నేను మిమ్ము చూచి నిజముగా గర్వించుచున్నాను

ప్రజాశయముల నిరోధించు యత్నం

నిజాం నవాబు ధోరణిపై విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 18 "పోరాట విరమణ ఉత్తరువులు చేయుట, లాయకాలీ మంత్రివర్గంచే రాజీనామా నిప్పించుట, ఒక సంఘమని పేరుపెట్టి వేరొక మంత్రివర్గము ఏర్పాటు చేయుట, నిజాం నవాబు తన ప్రజలపై విసిరిన చిట్టచివరిరాళ్లు ఈ విధంగా సంస్థాన పరిపాలనను ప్రజాస్వామ్య బద్ధము చేయవలెనెడి ప్రజల ఆశయముల నిరోధించుటకు నిజాం నవాబు తుదిప్రయత్నం చేయుచున్నాడు నిజాము, అతని సలహాదారుల కుతంత్రములు కుయుక్తులకు భారత ప్రభుత్వము ఇక మోసపోదనే నా విశ్వాసము' అని సంస్థాన కాంగ్రెసు కార్యాచరణ సంఘ సభ్యుడు శ్రీ మాడపాటి రామచంద్రరావుగారు ఒక ప్రకటన చేసిరి

నిజాం ప్రజలు గడచిన 14 మాసముల నుండి జరుపుచున్న పోరాటము లక్ష్యములు ప్రధానముగా రెండే సంస్థానము భారత సమాఖ్యలో చేరుట, సంస్థానమునందు వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పాటు చేయుట, ఇవే లక్ష్యములు ఈ లక్ష్యములు సమకూరువరకు నిజాం ప్రజలు సంస్థాన కాంగ్రెసు నాయకత్వమున తమ నిర్ణయించుకొన్న మార్గమును వదలుట భారతసేనలతో, భారత ఉద్యోగులతో సహకరించుచు, కలిసి కట్టుగ ప్రవర్తించుచు ఈ లక్ష్యసాధనకు కృషి చేసెదరు స్వామి రామానందతీర్థ విడుదలయిరి కనుక తిరిగి వారు నాయకత్వము వహించి ఉద్యమమును నిర్వహించెదరు అని రామచంద్ర రావుగారు ప్రకటించిరి

స్వామీ రామానంద తీర్థ ప్రకటన

హైదరాబాద్, సెప్టెం 18 హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ విన్నశైలు నుంచి విడుదల చేయబడెను

విడుదల అనంతరం స్వామీజీని పత్రికావిలేఖరి సందర్శించగా హైదరాబాద్ భారత ప్రభుత్వమునకు లొంగిపోయినది గనుక, భారత ప్రభుత్వం ముందుమీ ప్లాను చేసికొన్నదీ తనకు తెలియదని, స్వామి అనెను హైదరాబాద్ చరిత్రలో కల్లా అతి క్లిష్టమైన సమయమందు తాను విడుదుచేయబడితినని, స్వామీజీ అనెను ప్రజలంతా నిగ్రహముతో ప్రవర్తించవలెనని మేజర్ జనరల్ చౌదురీ ఉత్తర్వు పాటించి, తమ ఆయుధములను భారత సైనికాధికారులకు వప్పగింత పెట్టవలెనని రామానంద తీర్థ విజ్ఞప్తి చేసెను సైజాంవాద్ బ్రేడ్‌కాస్ట్ ప్రసంగంపై వ్యాఖ్యానము చేయుచూ, పరిస్థితిని సైజాం అలస్యముగా గ్రహించెనని, అయినా ఆ పరిస్థితులలో తాను చేయగలిగినది చేసెనని, ముందుముందు పరిస్థితి యేరీతి పరిణమించునో యిప్పుడే చెప్ప సాధ్యముకాదని, స్వామి రామానందతీర్థా అనెను హైదరాబాద్‌కు స్వాతంత్ర్యోదయమైనదని తాను విశ్వసించుచున్నట్లు స్వామి తెలిపెను సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘ సభ్యులను తీసుకొనివచ్చే నిమిత్తం బొంబాయి, బెంగుళూరు, ఢిల్లీ నగరములకు ప్రత్యేకముగా విమానములు పంపబడుచున్నవని స్వామి వెల్లడించెను

జమేదార్ గులాబ్ సింగ్ వీరమరణం

పూనా, సెప్టెంబర్ 18 హైదరాబాద్ సైనికచర్యలో మరణించిన జమేదార్ గులాబ్ సింగ్ కౌరవరుగ, కాంట్రోల్ తీసుకొనిన ఢిల్లీ, సంపూర్ణమైన సైనిక గౌరవములతో సమాధిచెసిరి

చాందాడిక్కుగా సంస్థానములోప్రవేశించిన భారత యూనియన్ దళాధిపతి బ్రిగేడియర్ దత్, గులాబ్ సింగ్ అంత్యక్రియలకు హాజరయ్యెను

శ్రీనగరులో నేడు సెలవు

శ్రీనగర్, సెప్టెంబరు 19 హైదరాబాదులో భారతసైన్యములు విజయకుంచింగుకు పంపబడుచూనగా నేడు సెలవుదినమని శ్రీనగరులో ప్రకటింపబడెను అ ప్రై

శాంతిరక్షణ ఆర్డినెన్సు క్రింద అరెస్టులు

ఏ ప్రాంతంలోనైనా నిర్బంధించు అధికారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 హైదరాబాద్‌పై, కేంద్రప్రభుత్వం ప్రారంభించిన పోలీసు చర్యల సందర్భములో, కేంద్రప్రభుత్వం తాలూకు సివిల్, మిలిటరీ ఉద్యోగులచేగాని, లేక రాష్ట్రప్రభుత్వోద్యోగులచేగాని నిర్బంధితుడైన ఏ వ్యక్తినైనా, 1948 ప్రజారక్షణ ఆర్డినెన్సు అమలులోనున్న యే రాష్ట్రములోనైనా లేక యూనియన్‌లో చేరిన ఏ సంస్థానములోనైనా తీసుకొనివచ్చి నిర్బంధించుటకు వీలుగా కేంద్రప్రభుత్వం కొన్ని చట్ట నిబంధనలను చేసినది 1948 ప్రజారక్షణ ఆర్డినెన్సులోని 8 వ సెక్షన్ ప్రకారం యీ నిబంధనలు తయారుచేయబడినవి ఇది యీరోజు కేంద్రప్రభుత్వ గజెట్‌లో ప్రకటించబడినది

మనదేశంలో బ్రిటిష్‌వారి ఆస్తి

రిజర్వ్‌బ్యాంకు విచారణ

బొంబయి, సెప్టెంబరు 18 భారత దేశములో బ్రిటిష్‌వారు, ఇతర విదేశీయులు యెంత ద్రవ్యము పెట్టుబడి పెట్టియున్నారు? విదేశములలో భారతీయులు యెంత ద్రవ్యము పెట్టుబడి పెట్టియున్నారు అను విషయమును ఇండియా ప్రభుత్వ పక్షమున విచారించుటకు భారత రిజర్వుబ్యాంకువారు ఒకపథకమును తయారు చేసియున్నారని తెలియుచున్నది ఈ సంగతులు తెలుపవలసినదిగా అంతర్జాతీయ ద్రవ్యనిధివారు తమ సంస్థలో సభ్యత్వము వహించుచున్న 45 దేశములను కోరిరి ఇందువిషయమై రిజర్వ్ బ్యాంకువారు ఒక ప్రశ్నావళి తయారుచేసిరని, యీ ప్రశ్నావళి అక్టోబరు 2 తేదీ వాణిజ్య, పారిశ్రామిక మండలులకు పంపబడునని తెలియుచున్నది భారతదేశము నందలి తమ ఆస్తిపై విదేశీయులకు హక్కు తొలగించుట ఈవిచారణ ఉద్దేశ్యమను భయములు నిరాధారములని, అమెరికా, కెనడాలు చేసినట్లు ఈవిచారణ మామూలుపద్ధతిలో జరుగుచున్నదనీ, ప్రభుత్వము వారికి దురుద్దేశము లేదని అభిజ్ఞవర్గములవారు చెప్పుచున్నారు

భారతదేశముతో నౌకావ్యాపారము చేయుటవల్ల విదేశీయ కంపెనీలకు వచ్చుచున్న ఆదాయమునగూర్చియు, ఈదేశమునకు వచ్చు యాత్రికులవల్ల భారత దేశమునకు లభించుచున్న ఆదాయమును గూర్చియు రిజర్వుబ్యాంకువారు త్వరలో ప్రత్యేక నివారణ జరపుదురని తెలియుచున్నది ఈ విచారణవల్ల తెలియవచ్చిన విషయములను గూడి అంతర్జాతీయ ద్రవ్య నిధి వారికి సమర్పించెదరు అ ప్రై

నైజాముకు గవర్నరు జనరలు జవాబు

ఢిల్లీ, సెప్టెంబరు 18 హైదరాబాదులోనున్న ఇండియా ప్రభుత్వపు ఏజంటు జనరలు కే యం మున్షీగారి ద్వారా నైజాము నిన్నటిదినము గవర్నరు జనరలుకు యీక్రింది రీతిగా సందేశమును పంపెను

నా ప్రభుత్వోద్గము రాజీనామా నిచ్చివది రాజ్యాంగ వ్యవహార బాధ్యతనంతను నన్నే వహించవలసినదిగా కోరెను

అందుకు ప్రత్యుత్తరముగా నేను వారితో యీ పనిని మీరు ఇంతకంటె ముందుగానే చేసియుండనందుకు చింతించుచున్నానని చెప్పితిని ఇట్టి విషమపరిస్థితిలో నేను ఏపని చేయుటకైనను కాలము మించిపోయినది అయినప్పటికీ, నేటి సాయంకాలమునకు యుద్ధమును విరమించవలసినదిగా నా సేనలకు ఉత్తరువు చేసితినని మీకు తెలియజేయుచున్నాను రజాకార్ల సంఘమును రద్దుచేయవలసినదనియు భారతప్రభుత్వ సేనలను బొలారంలోను సికింద్రాబాదులోనికి ప్రవేశించి ఆక్రమించుకొనునీయవలసినదనియు ఉత్తరవు చేసితిని

పైరీతిగా నిన్న నిజాము వ్రాసినలేఖకు ఇండియాగవర్నరు జనరలు నేడు యీక్రింది తంతివార్తను నైజాముకు పంపెను

మీ సందేశమునకు నేను కృతజ్ఞుడను ఈ వ్యవహారం శీఘ్రంగా ముగిసినందుకు మేమందరమును కృతజ్ఞులమై యున్నాము మీ ప్రభుత్వోద్గము సకాలములోనే స్వయముగా వ్యవహరించి యుండనందుకును వ్యవహారము నన్నింటిని చిక్కులపాలుచేసినందుకును మీకు కలిగిన పరితాపములో నేనుకూడా మీతో ఏకీభవించుచున్నాను మీరు మాకు పంపిన సందేశమును, పత్రికలలో ప్రకటింపబడిన మీరేడియో ప్రకటనమూలా నా ప్రభుత్వోద్గం అత్యంత శ్రద్ధతో జాగ్రత్తగా పరిశీలించుచున్నది

సికిందరాబాదుకు ప్రయాణ సౌకర్యాలు

సికిందరాబాదు, సెప్టెం 19 పోలాపూర్ నుండి సికిందరాబాదుకు మొట్టమొదటిగా తిరిగి మామూలు రాకపోకలను ప్రారంభిస్తూ జిల్లెల పోటారుబస్సుకు అటుపైపూ ఇటువైపూ వేలకొలది ప్రజలు నిలబడి హర్షధ్వానాలు చేసిరి ఈ బస్సులో అంతా పత్రికావిలేఖరు లున్నారు

నలదుర్గద్ద రజాకార్లు, పోలూరు నుండి బయలుదేరిన మన సేనలను కనీసం 24 గంటలైనా నిలబెట్టగలరని భావింపబడినదనీ, కాని ఆశ్చర్యకరంగా ఇక్కడి పోరాటం 20 నిమిషాలైనా పట్టలేదనీ ఒక సైనికోద్యోగి నేడన్నాడు

పూనా, సెప్టెం 18 జనరల్ రాజేంద్ర సింగ్‌జీ సతీమణి కన్యరాణి నేడు హైదరాబాదు రంగంలో గాయపడి పూనా సైనిక ఆస్పత్రిలో చేర్చబడిన సైనికులను దర్శించి వారిహితో తవాక్యములను పలికెను

"ప్రజాభీష్టానుసారంగా నైజాం సంస్థానభవిష్యత్తు నిర్ణయం"-నెహ్రూ

(1వ పేజీ తరువాయి)

శుభోదర్కమైనది ఈ సమయంలో ఇంతటి విస్తారమైన ఈ భారతదేశములో ఎక్కడనూ, మతకలహసంఘర్షణ మొక్కటి యైనను జరిగియుండలేదనుట చాలా గొప్ప విషయము అందుకు నేను అత్యంత కృతజ్ఞతాబద్ధుడను ఈ క్లిష్టపరిస్థితిలో హైదరాబాదు ప్రజలు ప్రశాంతముగా ప్రవర్తించి, శాంతిప్రతిష్ఠాపన ప్రయత్నమునకు తోడ్పడినందుకు వారిని నేను అభినందించుచున్నాను మనదేశములో మతసంఘర్షణలు చెలరేగగలవనియు, అనేక విపత్తులు ప్రమాదములు సంభవించగలవనియు చాలామంది మమ్ములను మందలించియుండిరి కాని యీ రీతిగా జోస్యము చెప్పినవారి ప్రవచనములన్నియు రిత్తవాక్యములని మన ప్రజానీకము చూపగల్గినది ఏదైనా విషమక్లిష్టపరిస్థితి దేశములో ఏర్పడినప్పుడు ప్రజలందిరును ధైర్యముగా, మర్యాదగా, ప్రశాంతముగా ప్రవర్తించి అట్టి పరిస్థితిని నెదుర్కొనగలరని నేడు లోకమునకు ఋజువు చేయగల్గిరి ఇది మన లోక ప్రజల నిదర్శనముగానుండుగాక ఇది మన భవిష్యదభ్యుదయమునకు నిదర్శనముగా నుండుగాక! ఇకముందునుండియు మత వైషమ్యముల ప్రస్తావనగాని సూచనగాని లేకుండుగాక, ఆ కృతిని సిద్ధాంతమునూ యీ వైషమ్యముల నడ్డగింపజేసిన హేయనీచసంకల్పములనూ మనము తిరిగి తలయెత్తకుండా పూర్తిగా వేయవలెను సర్వమత సమైక్యభారతదేశమును నిర్మాణము చేయుటకు పూనుకొనవలెను అట్టి భారతదేశము కావలెననియే మనము చిరకాలము కష్టించియుంటిమి అట్టి భారతభూమియందు ఎవరేమతస్థులైనను ప్రతిభారతీయునకు సమానహక్కు స్వాతంత్ర్యావకాశములు ఉండగలవు నేడు మనకిది సంతోషదాయకమైన సమయము కాని, ఏ కొప్పజాతియైనను, సంతోషసమయంలోగాని, కష్టకాలములోగాని తిన్నయత పొంది మైమరచి యుండరు మనము అనేక కష్టముల నెదుర్కొని వాటిని జయించి దాటగల్గితిమి మనకు కల్గిన విజయమును కూడా చక్కగా స్వీకరించి అంగుల్లమనము ప్రమత్తులము కాకుండ ప్రవర్తించవలెను

ఈ సమయములో మనము సాధించిన నిజమైన ఆత్మాభిమానము, కట్టుబిట్ట మొనర్చి భద్రపరచుకొనవలెను ఆత్మాభిమానమనగా, జాతీయైకమత్యము, పరస్పర సద్భావము, పరస్పరసహనముసై యున్నవి వీటిని సుస్థిర మొనర్చుకొనవలెను

నిన్న మొన్నటివరకు మనదేశయులై యుండినట్టియు, నేటికిని మన స్నేహితులైనట్టియు పాకిస్తాను ప్రజలకు యీసందర్భములలో నేనొక విజ్ఞప్తి చేయదలంచియున్నాను ఇప్పుడైనను వారు తమ భుక్తభ్రాంతును విడనాడి శాంతి సౌహార్దములకై మనతో కలిసి కృషిచేయవలెనని విజ్ఞప్తించుచున్నాను హైదరాబాద్ ప్రజలకు, మహమ్మదీయులకు మహమ్మదీయేతరులకు నా అభినందనలర్పించుచున్నాను

ఈదేశప్రజలలోనే సాయుధసంఘర్షణలు జరిగియుండుట కూడ విచారమును కలుగజేసెను అదృష్టవశాత్తు అది అంతయును సమాప్తమైనది హైద్రాబాద్‌లో ఒక అధికారకూటమి ఏర్పడి దుష్టమార్గమునుసరించినది దాని మూలముగానే అసంఘర్షణలన్నియు జరిగెను నైజాము తాను ఆశక్తముగా వ్యవహరించితిననియు తాను పెట్రోలు డ్రిప్పబడితిననియు, గ్రహించిందుకున్నను, తాను త్రోక్కిన త్రోవను విడిచి ఎవరికను వివేకముతో మసలిందునుకును నేను పంతోషించుచున్నాను ఇంతటి కాలహరణమైన పిమ్మట యిప్పుడైనను సవ్యముగా ఆయన ప్రవర్తించినందుకు ఆయనను అభినందించవలసియున్నది ఈసర్వమూర్ధమునే ఆయన ఇంకా ముందుగా అనుసరించియుండిన యెడల, అనేక దురవస్థలకు మన్నికపోరములు కలిగియుండెడివి కావు

గతించినదానిని గూర్చి నేనిక మాట్లాడదలచుకోలేదు ఎవరియెడలను ఈకమిటిపట్ల ద్వేషముండకూడదని కోరుచున్నాను హైదరాబాదుయొక్క భవిష్యత్తు ప్రజాసంకల్పానుసారము నిర్ణయింపబడగలదని మేము స్పష్టముగా చెప్పియున్నాము ఆ మాట మీదనే మేము నిలబడియున్నాము ఆ విధముగా నిర్ణయింపబడు భవిష్యత్తు భారతదేశముతో ఏర్పడుటయత్యంత సామాన్యమునం దిమిడియున్నదని నా నమ్మకము మన దేశచరిత్రయును భూగోళ సైద్ధాంతిక పరిస్థితియును, మన విజ్ఞాన సంస్కారములును యీ విషయమును బుజువు చేయగలవు

ప్రస్తుతము మనసేనల అధిపతి యే హైదరాబాదులో అధికారము వహించియుండును స్వయమైన నిత్యకృత్యాదివారి పరిస్థితు లేర్పడుటకు ఇంకను చాలా పని జరుగవలసి యున్నది సంస్థానములోని సాధారణ ప్రజాజీవిత వ్యవహారములలో అతిదు పైలైనంత తక్కువ జోక్యమును కలుగజేసికొను చుండవలసినదిగా అతనికి ఉత్తరువు లీయబడెను కల్లెలలో గాని పట్టణములలోగాని ఏదివరకువలెనే పనిపాటలు సవ్యంగా సాగిపోవుచుండవలెను

వెంటనే జరుగవలసిన యీ పని పూర్తియైన పిమ్మట, ఇతర ఏర్పాట్లు చేయబడును అటు పిమ్మట హైదరాబాదు రాజ్యాంగ విధానమును నిర్ధారణ చేయగల రాజ్యాంగ పరిషత్తును నెలకొల్పుటకు, ఎన్నికలు జరుగు నిమిత్తము ఏర్పాట్లు చేయబడును హైదరాబాదును మాతో చేరని భిన్నమైప్రాంతంగా గాని, పరసీమగాగాని మేమిదర కెన్నడును భావించి యుండలేదు, ఇప్పుడును భావించుటలేదు తిరిగి నొక్కి వక్కాణించుచున్నాను హైదరాబాదు ప్రజలు, హిందువులైనను మహమ్మదీయులైనను వారందరును, మాకు ఆప్తులను ఆత్మజనులునైయున్నారు భారతదేశ మహాప్రాభవసంపత్తిలోనుండు హైదరాబాదు మాతో కూడి భాగస్వామ్యమును కలిగినదై యున్నది

మునీరాబాదులో పట్టుబడ్డ నిజాం సైనికులు

బళ్ళారి, సెప్టెంబరు 18 మునీరాబాదులో మన సేనలు జరిపిన శత్రునిర్మూలన కార్యక్రమంలో 500 పైచిలుకుమంది నిజాంసైనికులు పట్టుపడిరి వీరిని బందీలుగా స్థానిక సెంట్రల్ జైలుకు తీసుకువచ్చిరి మునీరాబాద్ చుందలి కాంతిశీకుల సంరక్షణకు తగుఏర్పాటు త్వరలో జరుగునని కలెక్టర్ జనరల్ గద్రహోమీ ఇచ్చిరి ఇచ్చోటికి చ్చిన బందీలకు ఘనుకాలు చేసినవారిని గుర్తుంపట్టి అరికాళ్ళం మునీరాబాద్ స్త్రీలకు కలిగించబడునని కలెక్టరు గారు ఆ బందీలకు తెలిపిరి మనసీలు మునీరాబాద్ చేరకమునుపు కరాచీలు, రజాకార్లు అల్లాళ్ళో జానా నీచకృత్యములు చేసినట్లు ఫిర్యాదులు వచ్చినవి

రాజేంద్రసింహాజీకి అభినందన

గుంటూరు, సెప్టెం 18 ఆంధ్రమహాసభ సభ్యుడు కార్యదర్శి కల్లపల్లి పున్నయ్యశాస్త్రిగారు, భారతసైన్యము, నిజాం ప్రజలకు రజాకార్ల క్రూరులనుండి, నిజాం నిరంకుశత్వమునుండి విముక్తి కలిగించినందుకు దక్షిణ ప్రాంత సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింహాజీని అభినందించుచు సందేశం పంపిరి

ఈరోజు బ్లిగూడెంలో 144 వ సెక్షన్

తాడేపల్లిగూడెం, సెప్టెం 18 స్థానిక సబ్ మేజిస్ట్రేట్ శ్రీ టి సుబ్బారావుగారు యీ నెల 15 తేదీ నుంచి 2 నెలల వరకు యీతాలూకాలో సభలు, ఊరేగింపులు జరపకూడదని 144 వ సెక్షన్ ఉత్తరువు జారీచేసిరి

ద్రోణాచలం - కర్నూలు రైళ్ళు రాకపోకలు

చెన్నపట్నం, సెప్టెంబరు 19 ద్రోణాచలం-కర్నూలు మధ్య ప్రస్తుతం రోజుకు ఒక రైలు నడుపుటకు ఏర్పాట్లు జరిగినవి ఈ రైలు ఇంచుమించుగా ద్రోణాచలంలో 11-30 కి బయలుదేరి కర్నూలు 12 45 కు చేరి, తిరిగి అచ్చట మధ్యాహ్నం 1-45 కి బయలుదేరి 3-20 కి ద్రోణాచలం చేరగలదు అన్నిస్టేషన్లలో ఆగుతుంది

ఈ రైలు 20-వ తేదీనుండి నడవవచ్చునని తెలిసినట్లు మా కర్నూలు విలేఖరి వ్రాసినాడు

లాయకాలీమంత్రివర్గపు దుర్వ్యయం

సికిందరాబాదు, సెప్టెంబరు 19 హైదరాబాదుకు ముఖ్య సివిల్ పరిపాలకుడుగా నియమింపబడిన డి ఎస్ బక్షే చేయవలసిన ప్రథమ విధులలో, హైదరాబాదు ఖజానాను పూర్తిగా పరిశీలించుట ముఖ్యమైనదని ఆ ప్రై ప్రత్యేక విలేఖరి వ్రాయుచున్నాడు

నిజాంప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి శ్రీ ఎన్ సుప్త, సంస్థానం తీలుపల ఇంతకాలమూ సెలవుపై ఉండి నిన్న సికింద్రాబాదులో ప్రవేశించెను లాయకాలీ మంత్రివర్గం, విదేశములలో ఆయుధ సామగ్రి కొనుటకు, సంస్థాన నిజాంను విచ్చలవిడిగా ఖర్చుపెట్టినదనీ, విదేశములో ప్రచారము కనుగూడ చాల దుర్వ్యయం జరిగినదనీ, ఈ ఖజానాకు "రహస్య ద్రవ్యం" అని పేరుపెట్టినదనీ మిస్టర్ గుప్త ఆ ప్రై విలేఖరికి తెలియజేసెను

జరిగిన దుర్వ్యయమంతటినీ దర్యాప్తు చేయబడుచున్నది హైదరాబాదు నిల్వలను భారతప్రభుత్వం ఆటకాయించుట సంస్థాన ప్రజలకు చాల మేలైనదనీ, దానిలో ఖజానాలో కొంతయినా రక్షింపబడినదనీ కూడ గుప్త అన్నాడు

త్వరలో సంస్థాన కాంగ్రెస్ నాయకుల సమావేశం

సికిందరాబాద్, సెప్టెంబర్ 19— హైదరాబాద్ సంస్థాన కాంగ్రెస్ నాయకులందరూ విడుదలైనవారని, తమ భవిష్యత్కార్యక్రమమును నిర్ణయించుకొనుటకై వీరందరూ త్వరలోనే సమావేశం కానున్నారని స్వామి రామానంద తీర్థా నేడు ఎ పి ఐ ప్రత్యేక విలేఖరికి చెప్పెను

శ్రీ మొ॥ తిరుమలరావుగారికి ఆంధ్ర వాణిజ్యసభ విందు

చెన్నపట్నం, సెప్టెంబరు 18 లండన్ పార్లమెంటరీ సమావేశమునకు భారత పార్లమెంటరీ ప్రతినిధులలో పర్యటనగా నియమింపబడిన శ్రీ మొసలికంటి తిరుమలరావుగారికి ఆంధ్ర వాణిజ్య సభవారు నేడు సాయంకాలం విందుచేసిరి

వాణిజ్యప్రభాకులు శ్రీ సిటూరు సరసింహారావుగారు అధ్యక్షత వహించిరి సభకు డా॥ పట్టాభి సీతారామయ్యగారు, మంత్రులు శ్రీ కళా వెంకట్రావు, శ్రీ బీమల కూర్మయ్య, శ్రీ కె మాధవమీనన్‌గారు, శ్రీ కల్లూరి సుబ్బారావు, కడిరంగయ్యనాయుడు మొదలగు వారు విచ్చిరి విదేశములతో భారత దేశ వ్యాపార వాణిజ్యాభివృద్ధికి శ్రీ తిరుమలరావుగారు ప్రస్తుతావకాశమును పురస్కరించుకొని కృషిచేయవలెనని శ్రీ సరసింహారావుగారు శ్రీ కళా వెంకట్రావుగారు మొదలగువారు కోరినారు డా॥ పట్టాభిగారు, శ్రీ కళా వెంకట్రావుగారు, మాధవమీనన్‌గారు, కల్లూరి సుబ్బారావుగారు, పున్నయ్యగారు తిరుమలరావుగారినిగురించి ప్రశంసా వాక్యములు చెప్పిరి శ్రీ తిరుమలరావుగారు కృతజ్ఞతా వ్యక్తపరిచిరి శ్రీ వర్మ్యాన్ చెట్టిగారి అభినందనలతో విందు ముగిసినది

కమ్యూనిస్టుల అరెస్టు

ఏలూరు, సెప్టెంబరు 18 సబ్‌కలెక్టరు కె రామాచారిగారు నిన్న ఏలూరు వాస్తవ్యులు చిట్యాల సుబ్బారావు, సెల్లిగుండ్ల వాస్తవ్యుడు కొల్లు పుల్లయ్య అనే ఇద్దరు కమ్యూనిస్టులను అరెస్టుచేసి

గుడివాడ

గుడివాడ, సెప్టెంబరు 16 మీ తాలూకా పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టరు చారి గారు అట్లూరి సీతారామయ్య అనే ప్రముఖ కమ్యూనిస్టుని అరెస్టుచేసిరి ఈరోజున పోలీసులు చాలా దినములనుంచి పనిగట్టు చున్నారు

మచిలీపట్నం

మచిలీపట్నం, సెప్టెం 16 అదనపు సబ్ మేజిస్ట్రేటు వెంకటస్వామినాయుడుగారు, 13 వ తేదీన నడకుదురు గ్రామములో చల్లపల్లి పోలీసువారిచే అరెస్టు చేయబడిన మండల సత్యనారాయణ, నింగిరెడ్డెమ్మ, మంచెం వెంకటప్పయ్య, కరుగూరి ప్రభాకరం, ఎవని సోమయ్య అను కమ్యూనిస్టులకు ఐ పి సి 143 సెక్షన్ క్రింద ఒక్కొక్కరికి 3 రూపాయలు కనిష్ఠ శిక్ష విధించి దివితాలూకా ప్రాంతపౌరులోని మార్గరు కమ్యూనిస్టులను, పోలీసువారిచే కనుకబడుచున్న కమ్యూనిస్టులను దాచి, 1948 సంవ॥ ఆర్డినెన్సు 2 సెక్షన్ క్రింద నేరము నేరిగా ఒక్కొక్కరికి 6 రూపాయలు కనిష్ఠ శిక్ష విధించిరని తెలియవచ్చినది

చిత్రకోట కొండిమూలిక

పూర్ణిమ (18 10 48) నాడు ఒక్కహోదాడు తీసుకొన్నచో ఉబ్బసమును నిశ్శేషమొనర్చు ఉత్తమౌషధము ఇంగ్లీషులో వ్రాయుడు

- Mahatma Dayal Das Baba, - Santpsi Ashram P O Chitrakot U P

శాంటంగ్ రాష్ట్రరాజధానికై చైనాలో ఉభయపక్షాలకు ఘోరయుద్ధం

నాంకింగ్, సెప్టెం 18 శాంటంగ్ రాజధానియగు ట్సియాన్‌కై నేడు మహాఘోరసమరము జరిగెను జాతీయ సైన్యముల సహాయార్థము విమానములలో సైనికులు వచ్చుచుండిరి కమ్యూనిస్టులు నిరంతరముగా దాడులు గావించుచుండినప్పటికి ట్సియానును రక్షించుచుండిన జాతీయ సైనికులు విమానముల సహాయముతో నగరము దగ్గరగానున్న తమ ప్రధాన స్థానములను పట్టుదలతో అంటిపెట్టుకొని యుండిరని తెలియుచున్నది ఒక్క చాంగ్ స్టిస్ రంగములోనే 60 వేలమంది కమ్యూనిస్టులు దాడిచేయుచుండిరని ఒకవార్త తెలుపుచున్నది

ట్సియాన్ దక్షిణమున 40 మైళ్ళ దూరములోనున్న టాయ్యూన్ ప్రాంతమునందు పోరాటము ప్రజ్వలించెనని తెలియుచున్నది ఇచ్చట జాతీయ సైన్యములు ఉత్తరముగా రైల్వే లైనువంట ముందుకు వెళ్లుచున్న బలీయము కమ్యూనిస్టు సైన్యమును అడ్డగించిరి మంచూరియా యందలి కమ్యూనిస్టు సేనాపతి జనరల్ లసిపిమో యింకా రెండు లక్షలమందిని యుద్ధములోనికి పంపుటచేత చిన్ చౌ పట్టణము పలుపలి కైదారంట్టు ఘోర సంగ్రామము జరగుచున్నది ఈ పట్టణము మంచూరియన్ సమీపమే చైనా జాతీయ సైన్యము ప్రధానస్థావరము

పాకిస్తానుకు రజ్వీ మొర

నాగపూరు, సెప్టెంబరు 18 పాకిస్తాన్ వెంటనే హైదరాబాదును రక్షించ పూనుకొనవలెనని కాశీం రజ్వీ తరఫున ఆ ప్రభుత్వానకు రేడియోద్వారా మొరపెట్టుకొనబడెనని తెలియుచున్నది

FLY BY 10A
INDIAN OVERSEAS AIRLINES LTD
to
BOMBAY
సిటి బుకింగ్ ఆఫీసు,
కనక బిల్డింగ్సు
28, మౌంట్ రోడ్.
మద్రాసు
టెలిఫోన్: 84490
STAR LINE
Fly your freight

కావలెను

నెల్లూరుజిల్లాకు ఏజన్సీలు ఇన్ స్పెక్టరు కావలెను జీతం నెలకు రు 100/- టి ఏ రు 87/- వ్యాపారం గ్యారంటీ అవసరం వివరములకు పీపిల్స్ ఇన్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, 30 మూర్ స్ట్రీట్, మద్రాసు 1

నోటీసు

కృష్ణాజిల్లా, దివితాలూకా, అవనిగడ్డ గ్రామ కాపురస్తుడు నేమల ముత్తయ్యగారి తాల్కా 1946 సంవత్సరం తాల్కా లెక్క సంబంధించిన రోజు పుస్తకం 1 ఆర్డర్ 1 రెండు పుస్తకములున్నూ బందరు కారులో వెళ్లుతూ యుండగా పోయి పారిపోయినవి సదరు పుస్తకములు దొరికినవారు ఎవరైనా మాకు చేర్చెయడల్న వారికి 50 బహుమతి ఇచ్చెదను

వేముల బసవయ్య వ్రాలు

టెండరు నోటీసు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఎండుమెరప, చింతపండు, సెనగపప్పు, కందిపప్పు సప్లయి.

ఎం. & ఎస్ ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు ఎండుమెరప, చింతపండు సెనగపప్పు, కందిపప్పు సప్లయి చేయుటకు దిగువ విధముగా సూపర్ స్క్రైబ్ చేసిన, సీల్డు కవర్లలో విడివిడిగా టెండర్లు కోరబడుచున్నవి. అని 4-10-48 తేది సాయంత్రము 3 గంటలవరకు డిప్యూటి జనరల్ మేనేజరు (స్టోర్స్ ఎస్.) గారిచే తీసుకొనబడును

సరుకు టెండరుమీద సూపర్ స్క్రైబ్ చేయవలసినది

ఎండుమెరప — "GS/OR/54/XI - Tender for Chillies"
చింతపండు — "GS/OR/53/XI - Tender for Tam rind"
సెనగపప్పు — "GS/OR/248/V - Tender for Bengalgram dhall"
కందిపప్పు — "GS/OR/TD/MAS/V1- Tender for Toor Dhall"

టెండర్లు నిర్ణీత ఫారములో ఒక్కొక్క సరుకుకు విడివిడిగా పంపవలెను టెండరు ఫారము ఖరీదు రు 1/- మద్రాసు, పార్కు టవున్‌లోని ఎం అండ్ ఎస్ ఎం రైల్వే పే-మాస్టరు అండు క్యాషియరు వారికి మణియార్డరు ద్వారా గాని పోస్టల్ ఆర్డరు ద్వారా గాని చెల్లించవలెను. ఈ సొమ్ము వాపసు చేయబడదు

పే-మాస్టరు అండు క్యాషియర్ గారికి డబ్బు చేరిన వెంటనే సప్లయికి సంబంధించిన మరతులు నిబంధనలతో సహా టెండరు ఫారములు సప్లయి చేయబడును

Dy General Manager, (G S)
20-9-48 Madras

కైలాసకొండ మూలిక (రిజిస్టర్డు)

దినిని 18 10 48 పూర్ణిమనాడు ఒక పాతాదుతిసి తుంటే ఉత్సవము పాత్రిగా దయచేయగలు వారుల అంగ్లములో వ్రాయుడు

Brahmachari G Das Sri Sidh Brahmachari Sewa Ashram, P O Chitrakot (U P)

బళ్ళారిజిల్లా:
సేత్ ప్రేంరాజ్ పృథ్వీరాజ్
బల్‌డువా సి బి బళ్ళారి
మాన్యుఫాక్చరర్లు:
ది మాచ్ కార్పొరేషన్ ఆఫ్ మద్రాస్ శివకాశి (యస్ ఐ రైల్వే)

శాంతి భద్రతల కాపుదల చర్యలు

అనంతపురంజిల్లాలో కొన్నిచోట్ల 144-వ సెక్షన్

అనంతపురం, సెప్టెంబరు 16 హైదరాబాదు సంఘటనవల్ల స్థానికముగ ఎట్టి అవాంతరములు జరుగకుండా కాపాడుటకు అధికారులు సకాలములో కట్టుదిట్టములు చేసిరి మతకలహము కనకాళము లేకుండా అమమాన్యాస్పదులను వారిని నుమారు నలుబదిమందిని జిల్లాలో ఇప్పటికి అరెస్టుచేసి స్వాధీనములో నుంచుకొన్నారు అట్టి ప్రదేశములలో 144 సెక్షన్ జారీచేసిరి రక్షణాగారులకు ఖైదీలకు ఆహారము, వైద్యము మొదలగు వసతులు తక్షణమే కలిగించుటకు తగిన ఏర్పాట్లు చేయబడినవి

హైదరాబాదు సంస్థానములోని ఆక్రమిత ప్రదేశములలో పరిపాలన సాగించుటకు ఈ మండలమునుండి పలువురు వుద్యోగులు నియమితులై వెళ్లిరి

జిల్లా అంతయు శాంతియుతముగా వున్నట్లు తెలిసినది (స్వ వి)

గుత్తి

సెప్టెంబరు 16 స్థానిక పోలీసువారు నిన్న నిచ్చట శాంతి భద్రతల కాపుదల నిమిత్తము లతీఫ్, కరీం, వుస్మాన్, మక్దుం, సింజారి హుసేను, పి జహీర్ ఖాన్, మహబూబ్ ఖాన్, ఫకృద్దీన్, పెద్ద పక్రూ అనువారలను అరెస్టుచేసిరి

పాలవంచ తాలూకా ప్రజలకు విజ్ఞప్తి

చెన్నపట్నం, సెప్టెం 18 శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు పాలవంచ తాలూకా ప్రజలకు ఈ దిగువ విజ్ఞప్తి చేయుచున్నారు

నిజాం నవాబు ఇండియన్ యూనియన్‌కు లొంగిపోయినట్లు నేటి రాత్రి రేడియోద్వారా తెలిసి, నేటికి మీ కష్టములు తీరినందులకు భగవంతునికి అనేక హృదయపూర్వక వందనములర్పించినాను నుమారు సంవత్సరంపై చిలుకునుండి మీరు మీ గ్రామములు ఇండ్లు, వాకిళ్లు వదలి, పోలవరం, భద్రాచలం తాలూకాలకు చేరి పడుచున్న యిడుములు కళ్లారా చూచి చేయునదిలేక చాలా విచారపడ్డవారిలో నే నొకడను మీకు కలిగిన ధన, ప్రాణ, మానసష్టములకుతోడు యీ మధ్య కలరా వ్యాధిసూడావచ్చి కొంతమందిని తన పొట్ట పెట్టుకొన్నది

ఇప్పుడు మీరు నిర్భయంగా మీ మీ గ్రామములు చేరి సుఖజీవనం చేయుటకునూ శాంతిభద్రతలు నెలకొలుపుటకు ఇండియన్ యూనియన్‌కు సర్వవిధములా తోడ్పడుటకునూ మిమ్ము కోరుచున్నాను

కార్మిక తగాదాల విచారణ సంఘం

చెన్నపట్నం, సెప్టెం 17 చెన్నరాజధానియందు యేదైనా ఒక పరిశ్రమలో ఉద్భవింపగల కార్మికతగాదాలన్నియును విచారణ చేసి బాహుళ్య అధికారము పారిశ్రామిక వివాదసంఘమునకు సంబంధించి ప్రభుత్వమువారు పారిశ్రామిక తగాదాల చట్టము సెక్షన్ 10 క్రింద చేసిన ఉత్తరువు చెల్లనేరదని హైకోర్టులో న్యాయవాది కె సుబ్బరావుగారు యీ దినం పట్టి అండ్ రావు (ఇంజనీర్సు) లిమిటెడ్ తరపున దాఖలు చేయబడిన మాండమస్ దరఖాస్తును అంగీకరిస్తూ తీర్పు చెప్పిరి ఈ విచారణ సంఘమువారు ఏవైనా ప్రత్యేక కార్మిక తగాయిదాలను విచారణ చేయవలెనని కోరుట చట్ట ప్రకారము చెల్లునుగాని అన్ని తగాదాలు విచారణ చేయవచ్చునని బాహుళ్యమైన అధికారమును ప్రభుత్వము ఒకేమారు ఆ సంఘానికి కొసగుట తప్పని యుక్తి అండ్ రావు కంపెనీ తగాదాను పై విచారణ సంఘానికి మాచించకపోయినందున ఆ తగాయిదా పరిష్కరించుటకు విచారణ సంఘానికి అధికారము లేదనియు తీర్పుచెప్పబడెను

కృష్ణపెన్నారు ప్రాజక్టు

మదరాసు, సెప్టెం 18 ఈ ప్రాజక్టునకు ప్రథమ పరిశీలన ఘార్తికాగలదనే ప్రభుత్వమువారు నమ్ముచున్నారు కీర్తికమ్ము కాల్వ ప్రారంభ పరిశోధన జరుగలేదు ఆ కాల్వక్రింద ఎన్ని ఎకరాలు సాగవునో ప్రత్యేకంగా పరిశోధించ వీలు లేదు అవసరమనియు, పబ్లికువర్క్సు మంత్రి భక్తవత్సలంగారు నేడు అసెంబ్లీలో నాగప్పగారి ప్రశ్నకు బదులుచెప్పిరి

నా - ఉన్న ఉద్యోగులలో 1/3 వంతు మందిని రామపాదసాగరం తుంగభద్ర ప్రాజక్టులకు పంపించేస్తున్నారు కనుక, యిక్కడ తగ్గిపోయిరా?

మంత్రి - కాదు అనేకపనులకు అనేక చోట్లకు ఉద్యోగులను మార్చుచుందుము కొందరు ఓవర్సీర్లు రాజీనామానిచ్చి వెడలిపోయిరి కాని ఖాళీలు భర్తీచేయుటకు శిక్షణ పొందిన శిబ్బందిని తయారు చేయుటకు అనేక పద్ధతులనుసరించబడుచున్నవి" అని మంత్రిగారు వేరొక ప్రశ్నకు బదులు చెప్పిరి

సెనేటునుండి కార్పొరేషనుకు ఎన్నిక

మదరాసు విశ్వవిద్యాలయం సెనేటు నుండి బషీర్ మహ్మద్ సయ్యద్‌గారు మదరాసు కార్పొరేషనుకు పోటీలేకుండా ఎన్నికగాంచిరి

పన్ను మినహాయింపుచుట

అడయారులోని దివ్యజ్ఞాన సమాజము వారి ఆస్తులపై పన్ను విధించరాదను కమిషను సూచనను ప్రభుత్వము బారంగీకరించిరి

బ్యాంకుల వ్యాపారము సక్రమముగా నడచుటకు ఆర్డినెన్సు

పెట్టుబడుల నిచ్చు విషయమున కంట్రోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 గడచినవారి జరిగిన సమావేశంలో అధినివేశ శాసన సభకు పని ఒత్తిడివలన "బాంకు వ్యాపారపు బిల్లును" ఆమోదించుటకు వ్యవధి చాలకపోయెను, దేశంలో బాంకు వ్యాపారము సవ్యమైన మార్గములలో నడుచునట్లు చూడగలందులకై, ఈ బిల్లును తక్షణమే అమలుజరుపుట అవశ్యకమని భావించి, ప్రభుత్వం అందులో నిప్రధానసూత్రములన్నిటినీ నేడొక ఆర్డినెన్సు రూపంలో అమలు జరిపినది ఆర్డినెన్సు పేరు "బ్యాంకు వ్యాపారపు కంపెనీల ఆర్డినెన్సు" ఆర్డినెన్సులో పొందుపరచిన ప్రధానసూత్రము లివి

1 నమోదుఅయిన బాంకులకూ, నమోదుకాని బాంకులకూకూడా రిజర్వుబాంకు వారు అవసరమైన సమయములలో యథేచ్ఛగా అడ్వాన్సులు మంజూరు చేయవచ్చును అడ్వాన్సులు తీసుకొనేబాంకుల వద్ద ఏ విధమైన సెక్యూరిటీలను హామీగా రాబట్టుకో వలెను అన్నది రిజర్వుబ్యాంకు వారే నిర్ణయించగలరు ఈ క్లాజువలన సవ్యమైన పద్ధతులలో నడచుచున్న బాంకులన్నిటికీ అవసరమైన ధనసహాయం చేయుటకు, రిజర్వుబాంకుకు సంపూర్ణాధికారం లభించగలదు

2 బాంకు డైరెక్టర్లలో ఎవరికైనా మరొక ప్రైవేటు కంపెనీతో సంబంధం వుండి, ఆ ప్రైవేటు కంపెనీ ఋణమునకు దరఖాస్తు పెట్టుకొనియెడల, సదరుబాంకు వారు ఆ కంపెనీవద్ద పూచీ ఖత్తులు (సెక్యూరిటీలు) తీసుకొనకుండా ఋణం గాని, అడ్వాన్సుగాని మంజూరు చేయకూడదు డైరెక్టర్లు బాంకుధనమును దుర్వినియోగం చెయ్యకుండా అరికట్టుటకు ఈ క్లాజు ఉద్దేశించబడింది సెక్యూరిటీలు పుచ్చుకొనకుండా ప్రైవేటు కంపెనీలకు లోగడ తాము మంజూరుచేసిన అప్పుల జాబితాను ప్రతి బాంకు రిజర్వుబాంకుకు అందజేయవలెను

3 విదేశీ బాంకు వ్యాపార కంపెనీలు ఇండియాలో తమ ఆస్తిపాస్తులను వైటి దేశములకు యిమ్టమువచ్చినట్లు బదిలీచేయుటకు వీలులేదు, తాము చెల్లించవలసిన ఋణబాధ్యతలలో నూరింట 75 వంతులు కిమ్మతుచేసి ఆస్తి అయినా దేశంలో నిలవ ఉన్నట్లు ప్రతి సంవత్సర పాదం చివర లెక్క చూపవలెను విదేశీబాంకు కంపెనీలు మనదేశంలోని ఖాతాదార్ల యోగక్షేమములకు భంగకరంగా వ్రవర్తించకుండా చూచుటకు ఈ క్లాజు ఉద్దేశించబడినది

4 ఋణమును ఫలానా సూత్రముల ననుసరించి ఫలానా మరతులమీద ఇవ్వవలసిందని బాంకు వ్యాపార కంపెనీలకు రిజర్వుబాంకు వారు అవసరమైనప్పుడల్లా ఆదేశించగచ్చును బాంకుల ఋణదాన విధానమును తగినరీతిగా మార్పుచేసుకొనియెడల, దేశంలో ధరల పెరుగుదలను కొంతవరకు అరికట్టుటకు వీలుపడును ద్రవ్యోల్బణమును అరికట్టుటకే ఈ అధికారమును రిజర్వుబాంకు హస్తగతం చేయడమైనది

5 రిజర్వు బాంకువారు దివాలాతీసిన బాంకు వ్యాపారకంపెనీల వ్యవహారములలో మధ్యవర్తిగా కలుగజేసుకొని, వాటి ఋణ బాధ్యతలను వీలైనంతవరకు సర్దివేసి అవసావదశలో ఉద్వాసనచెప్పే బాధ్యతను వహించవచ్చును

6 ఫలానా విధానం లేదా ఆచారం ఖాతాదార్ల యోగక్షేమములకు విరుద్ధంగా ఉన్నది కాబట్టి దానిని నిరమించవలసిన దని చెబుతూ రిజర్వు బాంకువారు బాంకు వ్యాపార కంపెనీలకు ఉత్తర్వులను జారీ చేయవచ్చును పేర్కొనగా వ్యవహరించుచున్న రెండు బాంకులుకలిసి ఏకమై పోవలెనన్నా, పరస్పరమైన లావాదేవీ ఏర్పాట్లను చేసికొనవలెనన్నా ముందుగా అవి రిజర్వు బాంకువారి అనుమతిని పొందవలెను

దేశముయొక్క బాంకు వ్యాపారమును సవ్యమైన పద్ధతులలో నడిపించుటకు ఈ ఆర్డినెన్సు సహాయ పడగలదని ప్రభుత్వం ఆశించుచున్నది

క్రమేపి ఆహారకంట్రోలు విధానం అమలు

రాష్ట్రీయ మంత్రుల సభ ఆమోదము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 నిన్న నియమింపబడిన రెండు ఉపసంఘముల నివేదికలను నేడు రాష్ట్రీయ ప్రధానుల, ఆహారశాఖ మంత్రుల సభవారు చర్చించి, ఆమోదించిరి యీ ఉపసంఘముల నివేదికలను కేంద్రప్రభుత్వమువారు అంగీకరించేయెడల గత సంవత్సరము దేశములోనుండిన ఆహార కంట్రోలు విధానమునకు ప్రభుత్వమువారు క్రమేపి మరలినవారగుదురు, గత సంవత్సరము రేషనింగుద్వారా ఆహారపదార్థములను రెట్లు సేకరించి పంపకము చేయుచుండిరో అట్టి విధానము దేశములో అమలుచేయబడినదనును ఈ విధానమును రెప్పుడు అమలుచేయవలెను? అను విషయము ఆయా రాష్ట్ర పరిస్థితులపై ఆధారపడియుండును ఇండియా ప్రభుత్వమువారి నిర్ణయమును ఆహారశాఖ మంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్ రామ్‌గారు సోమవారమునాడు పత్రికా ప్రతినిధుల సభలో ప్రకటింపవచ్చునని తెలియుచున్నది

నేటి ఆహారసభకు పండిత నెహ్రూ, సర్దార్ పటేల్, రైల్వే రవాణాశాఖ మంత్రి డా॥ జాన్ మత్తయి, ఆహారశాఖ మంత్రి జయరామ్‌దాస్ దౌలత్ రామ్, పరిశ్రమల, సప్లయిశాఖ మంత్రి డా॥ శ్యామ ప్రసాదముఖర్జీ, ఆర్థిక, వాణిజ్యశాఖ మంత్రి శ్రీ కె సి నియోగీ, శాఖలేని మంత్రి శ్రీ ఎన్ గోపాలస్వామి అయ్యంగారు హాజరైరి (ఆ ప్రె)

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యం

ఆచార్యరంగా ఉద్ఘాటన

ఛత్రపూర్, సెప్టెం 18 ఆంధ్రరాష్ట్ర నిర్మాణం తథ్యమని కాంగ్రెసు కార్యకర్త సభ్యుడు ఆచార్యరంగా నేడిక్కడ ఒక బహిరంగసభలో ఉద్ఘాటించెను. కాశ్మీర్ హైదరాబాదు పరిస్థితులవలన అంతరంగికంగా ఎట్టి సమస్యలువచ్చినా, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు పండిట్ నెహ్రూ అడ్డంకాడని ఆశించుచున్నానని కాబోయే రాజ్యాంగ శాసనంలో ఆంధ్రరాష్ట్రంకూడా పెడ్యూలు చేయబడునని నమ్ముచున్నాననికూడ ఆచార్యరంగా అన్నారు

పాకిస్తాన్, ఇండియా సరిహద్దు సంఘర్షణ

అమృతసర్, సెప్టెంబర్ 18 ఖార్లా పోలీసుస్టేషను ఆజమాయిషీలోని మూరీ గ్రామం దగ్గర భారత సరిహద్దు పోలీసులకూ, పాయింగ్ పోస్టులకు అరగంటసేపు సంఘర్షణ జరిగినట్లు తెలియుచున్నది

మనవైపున ప్రాణనష్టం లేదనికూడా తెలియుచున్నది

ద్రవ్యోల్బణమునకు ప్రతిక్రియలు

ఢిల్లీలో రాష్ట్రీయ మంత్రుల సభా ప్రారంభము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 ద్రవ్యోల్బణమునకు ప్రతిక్రియ లాలోచించు సభ నేడిచ్చట ప్రారంభమయ్యెను ఈసభలో వివిధ రాష్ట్రముల ఆహారశాఖ మంత్రులు ప్రధానులు పాల్గొనుచున్నారు భారత ప్రభుత్వమువారు స్థితికతులన్నిటినివిచారించినమీదట కొన్ని నిర్ణయములు గావించియున్నారు ఈ నిర్ణయములను వారు సభవారియెదుట నుంచెదరు ఆహారకంట్రోల్సును తిరిగి అమలు చేయుటకును ఖర్చులను చాలావరకు తగ్గించుటకును, మిగులు ధనమును ఆకర్షించుటకు ప్రజలు యెక్కువ ద్రవ్యమును కూడపెట్టవలెనని తీవ్రముగా ప్రచారము చేయుటకును ప్రభుత్వమువారు నిశ్చయించిరని అభిజ్ఞ వర్గముల వారు చెప్పుచున్నారు

వెంటనే ప్రతిఫలమొసంగు అభివృద్ధి స్కీమును ఎంచుకొనుటకు ఒక ప్రయారిటీ బోర్డు స్థాపింపబడునని అనుకొనుచున్నారు ఇతర స్కీములు ప్రస్తుతము ఆపియుంచబడును ఆర్థికస్థితి కుదుటబడువరకు మద్యపానవిషేధము, జమీందారీలరద్దు ఆపియుంచు అవకాశములకలదనికూడ వార్తలు తెలుపుచున్నవి భారత దేశములోనికి యెక్కువసరుకులు వచ్చునట్లు చేయుటకు గాను దిగుమతి కంట్రోల్సు సడలించిరని గూడ ఈ సందర్భమున చెప్పుచున్నారట (స్వ వి)

కాంగ్రెస్ అధ్యక్షతకు ముగ్గురు అభ్యర్థులు

డా॥ పట్టాభిగారి నామినేషన్

బొంబాయి, సెప్టెంబరు 18 రాబోవు భారతజాతీయ కాంగ్రెస్ అధ్యక్షు ఎన్నికకై డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ శంకరరావు దేవ్ గారు, సం॥ రా॥ ఎసెంబ్లీ స్పీకరు బాబు పురుషోత్తమదాస్ టాండన్‌గారు నామినేషన్లు దాఖలుచేసిరని నమ్మకముగా తెలియుచున్నది (ఆ. ప్రె)

ఇస్లాముకు మార్చబడిన హిందూ, సిఖ్ హరిజనులు

అమృతసర్, సెప్టెంబరు 18 ఇస్లాములోకి బలవంతంగా మార్చబడిన 150 మంది హిందూ, సిక్కు, హరిజనులు లాయల్పూరు, షాన్గోధా, సియాల్‌కోట్, మాంట్గోమెరీజిల్లాలనుండి భారత సైనికులచేత అమృతసర్‌కు తీసుకొని రాబడినారు.

మదరాసు రేడియో

సెప్టెంబరు 21 మంగళవారం

మదరాసు 2

7-0 క స్వాగతం 7-10 తెలుగులో వార్తలు 7-20 రికార్డులు, 7-30 జ్ఞానసంతానం, పాట 8-0 ఇం వార్తలు 8-15 టాకీ రికార్డులు 8-30 టి కె గణేశను పాట 12-30 ఓ ఎస్ చంద్రశేఖరము, వీణ 1-0 మహిళామండలి నిమ్మజాత్యుద్ధరణ ఎస్ అన్నపూర్ణదేవి ప్రసంగం బొమ్మలు చేయడం 1-30 ఇంగ్లీషు వార్తలు 1-40 ఫిల్మ్ రికార్డులు 2-5 తెలుగులో వార్తలు 2-15 ఎ శ్రీనివాసరాఘవన్ పాట 2-45 రికార్డులు 4-0 రమణి నాగళాలవారి పాట 4-30 ఇ రికార్డులు 5-30 చారుబాల, ఫిడిలు 6-0 ఇ వార్తలు 6-30 గ్రామస్తులకు తెలుగులో సౌగంధికం, పురాణం శిట్టుకవిత ప్రసంగం 7-15 తెలుగులో వార్తలు 7-30 స్వతంత్రభారత పౌరుని బాధ్యతలు తెన్నేటి విశ్వనాథంగారు 7-45 మధురమణి అయ్యరు 9-0 ఇ వార్తలు 9-15 అరవ పాటకం 9-30 రికార్డులు 9-40 వీరరాఘవము, వేదాంతం గార్ల పాట 10-0 నాగస్వరం

మలేరియా
అంతరించినది
అని వ్రాసికొనవచ్చును



మానవప్రపంచములో తుదముట్టింపవలసిన వ్యాధులనేకము లున్నవి అందులో మొదటిది మలేరియా మలేరియాను 'పాలుడ్రిన్' రెండు విధములుగా జయించును-రెండున్ను జ్వరము కుదుర్చుటకు, జ్వరము రాకుండ కాపాడుటకు యేర్పడినవి మీ కుటుంబమును 'పాలుడ్రిన్' మార్గాన్న కాపాడుము ప్రతి వారికి వారానికి మూడు బిళ్లలు యివ్వవలెను లేదా ఉత్తమ మని మీకు తోచినట్లయితే, ప్రతి మూడు రోజులకు ఒక బిళ్ల వంతున యిమ్ము

ఖరీదు 30 బిళ్లలు రు 1/6- లు
100 బిళ్లలు రు 8/- (పన్ను అదనము)
గవర్నమెంటు డిపార్టుమెంట్లు, ఆస్పత్రులు, పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేక ధరలు

మలేరియా నుండి విముక్తిచెందుటకు
'PALUDRINE'
"పాలుడ్రైన్" మీద ఆధారపడియుండుము

ICI
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.
కలకత్తా-బొంబాయి-మద్రాసు-కొచ్చిన్-న్యూ ఢిల్లీ-కాన్పూరు-కరాచి-రంగూన్-కొలంబో.
PH 15

ఇండియా గవర్నమెంటు డిస్పోజల్సు

టెండరు నోటీసు

దిగువవాటిని కొని, తీసుకొనిపోవుటకు డబుల్ కవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి

లాట్ నెం	స్టోర్సు	మొత్తము	ప్రతి డ్రమ్ము సుమారు తూనిక	లాటు 1-8 రిజర్వు ధర
(1)	MK 2 స్టీ ఫెనర్లు 5' బల్బు సెక్షన్	520 డ్రమ్ములు	6 cwts	రు 89,006
(2)	MK 8 స్టీ ఫెనర్లు 4' బల్బు సెక్షన్	1067 డ్రమ్ములు	4 cwts	రు 58,350
(3)	MK 6 ఆంగిల్సు కట్ & పాలిశ్డ్ 3'-9" (1¼" × 1¼")	223 డ్రమ్ములు	5 cwts	రు 19,513
(4)	MK 5 ఆంగిల్సు కట్ & పాలిశ్డ్ 4'-9" (1¼" × 1¼")	58 డ్రమ్ములు	7 cwts	రు 6,493
(5)	MK 7to9 కార్నర్ ప్లేట్లు, కప్పెట్లు వగైరా	22 డ్రమ్ములు	½ టన్	రు 2,750
(6)	MK 4 స్టీ ఫెనర్లు 1'-8"	400 డ్రమ్ములు	4½ cwts	రు 22,500

కూర్తుకుడి ఎల్ ఎల్ జి డిపోవద్ద నున్నవి

సూపర్ స్క్రైయిబ్ రిఫరెన్సు — టెండరు నెం RCM/39992/MS
చేరవలసిన ఆఖరు తేది — 18-10-1948 తేది సాయంత్రము 3 గంటలు.
టెండరు బహిరంగముగా తెరచుట — 18-10-1948 తేది సాయంత్రము 4 గంటలు
ఆఫరులు అంగీకారము కొరకు తెరచి యుంచబడు గడువు — 18-11-1948
ధరావతు పైకము — టెండరు విలువలో 10%కు తగ్గని మొత్తమును ఇంపీరియల్ బ్యాంక్ లేదా రిజర్వు బ్యాంకు లేదా గవర్నమెంటు ట్రెజరీలో రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మదరాసు వారి పేర "రెవిన్యూ డిపాజిట్ సెంట్రల్" అను హెడ్ క్రింద డిపాజిట్ చేసి, ఆ చలానాలేదా రశీదు టెండరుతో జతపర్చవలెను బ్యాంకి డ్రాఫ్టులు లేక చెక్కులు అంగీకరింపబడవు

ఫారం Con 117 లోని మరతులు, నిబంధనల ప్రకారము అమ్మకములు జరుగును సదరు ఫారము అన్ని డిస్పోజల్ ఆఫీసులలోను చూడవచ్చును

స్టోరుల మొత్తములు, టెండరుదారులకు ఇన్‌స్పెక్షన్సు, అమ్మకపు మరతులు వగైరా వివరములలో ఖాళీ టెండరు ఫారములు సగదుగా గాని, మనియార్డరు ద్వారా గాని రెండు టెండరు ఫారముల సెట్టు 1-8 రు 5/-చొప్పున చెల్లించి రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారినుండి పొందవచ్చును లేదా పనిచేయు వేళలలో ఆఫీసువందు చూచుకొనవచ్చును టెండరు రుసుము వాపసుచేయబడదు టెండరు ఫారములు ట్రాన్సుఫరు చేయగూడదు

స్టోరులను తనిఖీచేయుటకు అనుమతి పత్రములను యీ ఆఫీసుకు దరఖాస్తు చేసి బడయవచ్చును

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్‌ప్లనేడ్, మదరాసు

Edited, Printed & Published by S Sambnu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St G T Madras.